నవతెలంగాణ 1
మెదక్
సోమవారం | 06 మే 2024 | www.navatelangana.com

ముగిసిన అండూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్



నవతెలంగాణ-జిన్నారం, ఐడీఏబొల్లారం

మండల పరిధిలోని అండూరు గ్రామంలో నిర్వహించిన 'అండూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్' ఆదివారం ఘనంగా ముగిసింది. మొదటి బహుమతిని గడ్డపోతారం క్రికెట్ జట్టు, ద్వితీయ బహుమతిని అండూర్ గ్రామం క్రికెట్ జట్టు గెలు చుకుంది. టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన గడ్డపోతారం, అండూర్ క్రికెట్ జట్ల కెప్టెన్లను, క్రీడాకా రులతో పాటు వివిధ జట్ల కోచ్‌లను నిర్వాహకులు, అండూరు గ్రామ యువనేత పి.దుర్గేష్ బృందం అభినందించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అండూర్ గ్రామ యువ నేతలు, స్థానికులు, వివిధ జట్ల ప్రతినిధులు క్రీడాకారులు గడ్డపోతారం క్రికెట్ జట్టు ప్రతినిధులు కెప్టెన్లు పాల్గొన్నారు.

ఓటు తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ



నవతెలంగాణ-దుబ్బాక

ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి పౌరుడు తన ఓటును వినియోగిం చినప్పుడే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందని ఏఆర్ ఓ దుబ్బాక తహసీల్దార్ నల్ల వెంకట రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్, సహాయ ఎన్నికల అధికారి గరిమా అగ్రవాల్ ఆదేశాల మేరకు ఆదివారం ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ దుబ్బాక పురపాలిక కేంద్రంలోని , తెలంగాణ తల్లి విగ్రహ చౌరస్తా వద్ద 'స్వీప్ ఆధ్వర్యంలో మానవహారం నిర్మించి, 5 కే రన్" నిర్వహించారు.వారు మాట్లాడారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు విధిగా ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో జోగు ప్రభుదాస్,సీఐ పీ.శ్రీనివాస్,రెవిన్యూ,పోలీస్, ఎంపీడీవో,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,పలువురు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-వట్‌పల్లి

కేంద్రంలో బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్య మని ఎంపీ బీబీ పటేల్ అన్నారు. ఆదివారం సాయంత్రం వట్‌పల్లి ఎక్స్ రోడ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గత పదేండ్ల కాలంలో గ్రామ గ్రామ నా ఎల్‌ఈడి లైట్లు ఎంపీ నిధుల కింద మంజూరు చేయించినట్టు చెప్పారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేపట్టి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, స్థానికులు చంద్రశేఖర్, జగదీశ్వర్, జోగినాథ్ పాల్గొన్నారు.

ఊట్లలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఉట్ల, దాదిగూడెం గ్రామాల్లో మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామ్‌రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులు ఆదివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, రాష్ట్ర నాయకులు వెంకటేష గౌడ్ అంజనేయులు, నరసింహారెడ్డి, జిన్నారం మండల పార్టీ మండల అధ్యక్షులు నాయికోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గాలి అనిల్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా బీఆర్ ఎస్ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రుబీన నజీబ్ మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిం దన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ ఆహిర్ పరశురాం, పట్టణ అధ్యక్షులు నగేష్ గుప్తా, మాజీ వైస్ చైర్మెన్ బాసిత్, కౌన్సిలర్లు పుటాల విటల్, సయ్యద్ ముజామిల్, కోప్షన్ సెంబర్ ఉబేద్, లైక్, గోపాల్, దుర్గయ్య, నర్సింలు, శ్రీకాంత్, సతీష్ అన్న, మచం దర్, అంబదాస్, గుండన్న, మచ్చేందర్ పాల్గొన్నారు.

ధర్మాజీపేటలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 9వ వార్డులో యూత్ కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు బురాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచా రాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మధనం భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనగామ విజయ్ కుమార్,తుపాకి స్వామి,ముత్తి శశి కుమార్,చిందాకి స్వామి,తాడిచెట్టు కాడి బాలరాజు పలువురు పాల్గొన్నారు.

కల్యాణంలో పాల్గొంటే సకల శుభాలు



నవతెలంగాణ-నంగునూరు

కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి కల్యాణంలో పాల్గొన్న వారికి సకల శుభాలు కలుగుతాయని వైధికులు శ్రీమాన్ అవరవాది శేషఫణి ఆచార్యులు భక్తులకు ఉపదేశించారు. నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వేంకటేశ్వరాలయ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఉత్సవ మూర్తుల ఊరేగింపు, పల్లకి సేవ, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వర కల్యాణం కన్నుల పండుగగా జరిపించారు. అనం తరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శేషఫణి ఆచా ర్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఆలయ ద్వాదశ వార్షికోత్సవం జరుపు కోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంపూకుమారాచార్య, వినిత్ రామానుజ తివారి, కష్ణమాచార్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముదిరాజు సమాజాన్ని రెండుగా విభజిస్తే సహించం



నవతెలంగాణ-నంగునూరు

స్వార్థ ప్రయోజనాల కోసం ముదిరాజు సమాజాన్ని రెండుగా విభజించి లబ్ధి పొందాలనుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని సంఘం మండల అధ్యక్షులు పిల్లి నారాయణ అన్నారు. ఆదివారం నం గునూరు మండల కేంద్రంలోని ముదిరాజు మత్స్య పారిశ్రామిక సహకార భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వార్థ ప్రయోజనాల కోసం సంఘంలోనే కొంతమంది, ఇతర కులాలకు చెందిన మరి కొంతమంది ముది రాజులను రెండు వర్గాలుగా విభజించేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండి పడ్డారు. సంఘంలో ఎలాంటి హోదా లేకున్నా మండల అధ్యక్షులు అంటూ ఇతర గ్రామాలలో ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. 24 గ్రామాల ముదిరాజు పెద్దమనుషుల సమక్షంలోనే మండల అధ్యక్షులను ఎన్నుకునే ఆనవాయితీ వస్తుందని ఆ పద్ధతిలోనే గత ఏడాది మండల నూతన కార్యవర్గాన్ని ఎన్ను కోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం అదే కార్యవర్గం కొనసాగుతూ కాల పరిమితి ఉన్నప్పటికీ ముదిరాజు సమాజానికి తెలియకుండా నేనే అధ్యక్షుడిని అంటూ గ్రామాల్లోకి వస్తున్నారని అలాంటి వారిని ఎవరు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అప్పీస వెంకటయ్య, గౌరబోయిన సాయిబాబా, సలహాదారు అప్పీస నర్సింలు, డైరెక్టర్ గౌరబోయిన రాములు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-నంగునూరు

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి పి. వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నంగునూరు మండల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల పార్టీ పిలుపునిచ్చారు. ఆదివారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే ఆ హామీలను అడుగటానికి అవకాశం ఉంటుందని చెప్పారు.ఆయా గ్రామాల్లో కారు గుర్తు కు ఓటు వేయాలని దర్వాజా లకు పోస్టర్ లను అతికించారు. నంగునూరు మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు వుల్లి మల్లయ్య మహేందర్ రెడ్డి, చెలికాని మల్లేశం,బీనబోయిన మల్లేశం,సనాదుల బాల పోచయ్య సిర్రం సంపత్ తదితరులు హాజరైనారు. ఈ కార్యక్రమాల్లో 100 ఓట్ల ఇన్చార్జిలు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ మండల నాయకులు తాజా, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వోద్యోగుల వడ్డీ దందా..?

- రోజుకు రూ.లక్షకు రూ.3 వేలు వడ్డీ వసూలు..!
- మండలంలో ప్రతి రోజు రూ.లక్షల్లో ఆర్థిక లావాదేవీలు
- చూసిచూడనట్టు అధికారుల తీరు..



నవతెలంగాణ-బెజ్జంకి

సామాన్యుల అవసరాలు వారికి అవకాశాలుగా మారుతున్నాయి.ఎదుటివారి ఆర్థిక ఇబ్బంది వ్యాపారంగా మారుతుంది. మండల కేంద్రంలో వడ్డీ దందా,చిట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. అత్యవసరాల కోసం తీసుకున్న అప్పు మొత్తానికి శక్తికి మించి వడ్డీ కడుతూ భౌతికంగా,మానసికంగా,ఆర్థికంగా కుంగి పోతున్న సామాన్య కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.రోజువారి ఫైనాన్స్, విక్లీ ఫైనాన్స్,నెలవారి వడ్డీలు ఇలా పేర్లు ఏదైనా వడ్డీలతో అంతర్గతంగా సామాన్యుల కుటుంబాలకు నరకం చూపిస్తున్న సందర్భాలున్నాయి.ఈ దందాలకు అనాధికార చీటీ దందాలు నేటికి తోడు అవుతూనే ఉన్నాయి.ఆయా దందాలో అనాధికారికంగా లక్షల్లో ఆర్థిక లావాదేవీలు జరుగుతున్న అడిగేవారు ఎవ్వరూ లేరనే ధైర్యంతో దందా రాయుళ్ళు ఇష్టానుసారంగా వడ్డీలు వసూలు చేయడం మండలంలో సర్వ సాధారణమైందని పలువురు వాపోతున్నారు.

పేరు ఏదైనా దోపిడి సామాన్యమే....

మండల కేంద్రంలో నివసించే వారిలో అత్యధిక శాతం నిరుపేదలు,సామాన్యులు,మధ్యతరగతి వర్గాల ప్రజలే ఉన్నారు.వీరి అవసరాలరీత్యా ఫైనాన్స్, రోజువారి ఫైనాన్స్, నెలవారి వడ్డీ తదితర పేర్లతో నగదు అప్పుగా తీసుకుంటు ఉంటారు. అవసరాన్ని అసరాగా చేసుకుని ప్రైవేట్ వ్యాపారులు సుమారు 5 శాతం నుండి 10 శాతం వడ్డీ వసూలు చేస్తూ సామాన్యులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.రోజువారి ఫైనాన్స్ లో సుమారు రూ.10000 అప్పుగా తీసుకుంటే రూ. 8000 నగదు అందజేసి ప్రతిరోజు రూ.100 చొప్పున వంద రోజు ల్లో, రూ.10000 వడ్డి తీసివేయకుండా నేరుగా అప్పుగా తీసుకుంటే రూ.120 చొప్పున వంద రోజులు చెల్లించాలి. నెలవారి ఫైనాన్స్‌గారూ.50000 అప్పుగా తీసుకుంటే రూ.6500 చొప్పున పది నెలలు చెల్లించాల్సి ఉంటుందని సమాచారం. వడ్డీల పేరుతో సామాన్యుల నడ్డి విరుస్తూ, దోపిడి చేస్తూ ప్రముఖులుగా గుర్తింపు పొందడం విడ్డూరం. మండలంలో పలువురు ప్రభుత్వోద్యోగులు,పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ సహచర వ్యాపారులకు అత్యవసర సమయాల్లో రూ. లక్షకు రూ.3000 చొప్పున ఉదయం నుండి సాయంత్రం వరకు వడ్డీ వసూలు చేస్తున్నట్లు సమచారం. అప్పు వసూలు చేసే సమయంలో కొందరు దురుసు గా, అసభ్యకంగా వ్యవహరిస్తున్న సందర్భాల న్నాయని వినికిడి .

తనఖాగా వాహనాలు,అభరణాలు..?

వడ్డీ దందా వ్యహరంలో కొందరు ప్రభుత్వోద్యోగులు, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు,అయా రాజకీయ పార్టీ నాయకులు చక్రవడ్డీలు వసూలు చేస్తున్నారనే ప్రచారం ఉంది. వారిని ప్రశ్నించే వారే లేరనే అహంతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్డీలకు రుణాలందించే ముందు తనఖాగా వాహనాలు, విలువైన అభరణాలను వ్యాపారులు తమ అధీనంలోకి తీసుకుని వాటిని వసూలు చేసే క్రమంలో సామాన్యులపై దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు సమచారం.మండల కేంద్రంలో అనధికారికంగా వడ్డీ వ్యాపారం రోజుకు లక్షల్లో సాగుతుం దని విమర్శలు ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రంలో వడ్డీ వ్యాపారం నిర్వహించడంపై నిషేధం ఉన్నా ఈ వ్యాపారంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే ఉద్యోగ ఉపాధ్యాయులు, వ్యాపారులు, అయా రాజకీయ పార్టీలకు చెందిన పలువురు రాజకీయ నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రతి రోజు సాయంత్రం సమయంలో బహిరంగంగా వడ్డీ వ్యాపారులు చీటీల దందాలు నిర్వహిస్తున్న సంబంధితాధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడంలో అంతర్యమేమిటోనని ప్రజల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వడ్డీ వ్యాపారులు,రోజువారి, ఫైనాన్స్,చీటీ దందాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి సామాన్యులు దోపిడీ గురవ్వకుడా కాపాడుతారో లేదో వేచి చూడాలి.

అధికారుల దాడులు నామమాత్రేనా ..?

ఇటీవల జిల్లాంతట ఏకకాలంలో వడ్డీ వ్యాపారులపై టాస్క్ పోర్స్ అధికారులు దాడులు నిర్వహించి వ్యాపారుల వివరాలు వెల్లడించి నగదును,కీలకమైన పత్రాలను స్వాదీనం చేసుకుని కేసులు నమోదు చేశారు.మండలంలోని అయా గ్రామాల్లో వడ్డీ వ్యాపారులపై టాస్క్ పోర్స్ అధికారులు దాడులు జరిపి వివరాలు వెల్లడించికపోవడం మండలంలో చర్చనీయాంశమైంది.వడ్డీల దందాల్లో మార్పులేమి లేవని యథావిధిగా సాగుతున్నాయని అధికారులు నామ మాత్రపు దాడులే నిర్వహించారా?లేకా రక్షించే యత్నం చేశారా? అనే దోరణిల పలువురి అనుమానాలకు తావిస్తోంది. ఉద్యోగులు,పదవి విరమణ ఉద్యోగుల కార్యకలపాలపై టాస్క్ పోర్స్ అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

అబద్ధాల కాంగ్రెస్‌ను తరిమికొట్టండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్‌పూర్‌లో విస్తృత ప్రచారం



నవతెలంగాణ-అమీన్‌పూర్

అబద్ధాల హామీల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఏఆర్ బృందావన్ కాలనీ, బృందావన్ టీచర్స్ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులతో సమావేశ మయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామంటూ ప్రగల్భాలు పలికిన అధికార కాంగ్రెస్ పార్టీని అమలు చేయాలని ప్రశ్నిస్తే పార్లమెంట్ ఎన్నికలకు ముడి పెట్టడం కాంగ్రెస్ పార్టీ నైజానికి అద్దం పడుతోందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత నాలుగు సంవత్సరాలలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక స్వావలంబన అందించి అండగా నిలిచామన్నారు. ఉన్నత విద్యావంతుడు, ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేసిన వెంకట్ రామ్ రెడ్డిని బీఆర్ఎస్ లోకసభ బరిలో నిలిపిందని, అలాంటి వ్యక్తిని పార్లమెంటుకు పంపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ పాండు రంగారెడ్డి, వైస్‌చైర్మెన్ నరసింహ గౌడ్,కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే నారాయణఖేడ్ అభివృద్ధి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే జరిగిందని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో బసవేశ్వర చౌక్ నుంచి చౌరస్తా వరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ సెట్కార్ ఐదేండ్లు ఎమ్మెల్యేగా, ఐదేండ్లు ఎంపీగా చేశారని.. అయినప్పటికీ నారాయణఖేడ్‌ను అభివృద్ధి చేయలేదన్నారు. పైగా అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. గల్లి నుంచి ఢిల్లీ వరకు వారి కుటుంబమే పరిపాలన చేశారని.. అప్పుడు కనీసం ప్రజలకు నీటి సరఫరా కూడా ఇవ్వలేదన్నారు. పదేండ్లు బి.బి పాటిల్ కూడా ఏం చేయలేదని.. ఇప్పుడు ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఖేడ్ అభివృద్ధి సాధ్యమని.. కాబట్టి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రూబిన నజీబ్, జెడ్పీటీసీ రవీందర్ నాయక్, విట్టల్ రావు పటేల్, జగదీశ్వర్ చారి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-మనూర్

జహీరాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.సంగారెడ్డి, కె దిగంబర్ రెడ్డి, నిరంజన్, మల్లికార్జున్ పాటిల్‌లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని రాయిపల్లి, ధన్వార్, బోరంచ తుమ్‌నూర్ తదితర గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖేడ్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీనే కృషి చేస్తున్నదన్నారు. మనూర్ మండలం కాంగ్రెస్‌కు కంచుకోట అని.. కాబట్టి ఈ ఎన్నికల్లో సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం నాయకులు జగదీష్‌రెడ్డి, బ్రహ్మ నంద రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి..

నాగలిగిద్ద మండలంలోని ముక్తపూర్, దామర్‌గిద్ద తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ప్రణాళిక సభ్యులు నాగేష్ శెట్కార్‌లు కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పండరి నాథ్, శర్నప్ప గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కూలర్‌లో మంటలు..

- ఇంట్లో వస్తువులు దగ్ధమవడంతో..
- రూ.4.5లక్షల ఆస్తి నష్టం



నవతెలంగాణ-మునిపల్లి

ప్రమాదవశాత్తు ఓ ఇంట్లోని కూలర్‌లో మంటలు వ్యాపించి ఇంట్లో ఉన్న ఉన్న వస్తువులు కాలిపోయాయి. దాంతో రూ. 4.5లక్షల ఆస్తి నష్టం జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన మునిపల్లి గ్రామానికి చెందిన షేక్‌మోసిన్ తనకుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ (ఈ, 11 బ్లాక్)లో నివాసం ఉంటున్నారు. వారు టైలరింగ్‌తోపాటు బట్టల షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా ఎండాకాలం కావడంతో ఆదివారం ఇంట్లో ఉన్నకూలర్‌ను ఆన్ చేసి మర్చిపోయి బయటకు వెళ్లిపోయారు. దీంతో కూలర్‌లో మంటలు రావడంతో గదిలో ఉన్న బట్టల షాపు, ఇంట్లో ఉన్న ఫర్నిచర్‌తోపాటు వస్తువులు కాలి పోయాయి. దాంతో రూ.4.5 ఆస్తి నష్టం జరిగింది. సంఘటన స్థలాన్ని ఎస్ఐ సురేష్ పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జిపి మల్టీ పర్పస్ వర్కర్ మృతి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన లింగాల కనకయ్య (47) గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నాడు. అనారోగ్య సమస్యల వల్ల ఆదివారం రాత్రి మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన కనకయ్యకు న్యాయం చేయాలని అధికారులను కోరగా స్పందించిన ఎంపీడీవో జయరాం నాయక్ అధికారులమంతా కలిసి కనకయ్య కుటుంబానికి తగిన ఆర్థిక సాయం చేస్తానని హామీనిచ్చారు.

దొంగ హామీలతో అధికారంలోకి కాంగ్రెస్..



నవతెలంగాణ-కల్హేర్

కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు, గ్యారెంటీలతో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని.. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా సిర్గాపూర్ మండలంలోని వంగ్దళ్, వాసర్, సూర్య తండా ,గరుడే గావ్, సీమల పాడు గ్రామాల్లో ఆదివారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల్లో 420 అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పినా.. ఆరు నెలలవుతున్నా అమలు చేయట్లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలు ప్రతీ లబ్దిదారులకు అందాయన్నారు. కాబట్టి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను ఓడించి.. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ మైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్, వైస్ ఎంపీపీ మాధవరావు పాటిల్, నాయకులు మాజీ సర్పంచ్ బాలాజీ, కేరోబా పటేల్, శంకర్ పాటిల్, నర్సింగరావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, జెడ్పీటీసీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతీ ఇంటికి నల్లానీళ్లు, రైతులకు రైతుబంధు, రైతు బీమా, తాగునీరు, 24 గంటల ఉచిత కరెంట్, ప్రతీ గ్రామానికి పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, కల్యాణ లక్ష్మి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందన్నారు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెప్పి.. మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప.. మిగిలిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు బాలయ్యా, కిష్టారెడ్డి, ఎంపీటీసీ సంగప్ప, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులకు వ్యతిరేకం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

బీజేపీ, బీఆర్ఎస్‌లు రెండూ ఒక్కటేనని.. రైతులకు వ్యతిరేకమైన ఆ రెండు పార్టీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకల శ్రీహరిరావు అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాటాడుతూ.. పదేండ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను మోసం చేశాయన్నారు. బీజేపీ ప్రభుత్వం మూడు రైతు నల్ల చట్టాలు తీసుకొచ్చి.. రైతుల భూములను కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేసిందన్నారు. అందుకు రైతులు ఏడాది పాటు ఢిల్లీలో పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ పోరాటంలో ఎంతోమంది రైతులు మృతి చెందారని.. కాబట్టి రైతు వ్యతిరేకి అయిన బీజేపీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. జహీరాబాద్ పార్లమెంట్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, రైతు రక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగేష్ షెట్కర్ పాల్గొన్నారు.

జోగిపేటలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల ప్రచారం







నవతెలంగాణ-జోగిపేట

పార్లమెంటు ఎన్నికల్లో సందర్భంగా జోగుపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తమ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు 9 వ వార్డులో, బీఆర్ఎస్ పార్టీ నాయకులు 19 వ వార్డులో, బిజెపి పార్టీ నాయకులు 14 వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సురేష్ షెట్కార్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-జోగిపేట

జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపొందడం ఖాయమని జోగిపేట కాంగ్రెస్ నాయకులు కన్నా అనిల్ రాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ప్రభు త్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుత న్నదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటల్లో ఇప్పటికే మెజార్టీ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే దేశాన్ని అమ్మేస్తుందన్నారు. ఇప్పటికే ప్రయివేటీకరణను ప్రోత్సహిస్తున్నదన్నారు. 10 ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభు త్వం నామమాత్రపు పథకాలను అమలు చేస్తూ ప్రజల ను నిలువునా మోసం చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాల న్నారు. కాంగ్రెస్ పథకా లతో పేద వర్గాల అందరికీ మేలు జరిగింద న్నారు. ఇందిర మ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు వివరిస్తావ న్నారు. ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ పట్ల మంచి స్పందన వస్తుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
సోమవారం | 06 మే 2024 | www.navatelangana.com

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోహిర్



మండల పరిధిలోని పైడిగుమ్మల్, నాగిరెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి వెంకటాపూర్, కొత్తూరు డి, చింతల్ఘట్ గ్రామాల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అభివృద్ధి జరగాలంటే అది కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రామకృష్ణారెడ్డి, శివకుమార్ పీఏసీఎస్ చైర్మెన్ స్రవంతి, మాజీ సర్పంచ్ రాజశేఖర్, ఖలీమ్, రవి, నర్సింలు, నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డిలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా టీఎస్‌యూటీఎఫ్ నాయకులు టి. లక్ష్మారెడ్డి, బి .సాయిలు, పి. శ్రీనివాసరావు, వి .అనురాధ జి. ప్రభాకర్ తమ ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులందరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి ఉపాధ్యాయులే ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. తదనంతరం ఎలక్షన్ డ్యూటీలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు 7, 8 తేదీల్లో జరగబోయే ట్రైనింగ్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సౌకర్యం కల్పించాలన్నారు. మొదటి ట్రైనింగ్ కు హాజరై తర్వాత వడదెబ్బ, ఇతర కారణాల రీత్యా అనారోగ్యానికి గురైన ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సంగారెడ్డి ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు.అదేవిధంగా ఇదే విషయమై డీఈవో వెంకటేశ్వర్లుతో చర్చించారు.



ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి

నవతెలంగాణ-రామచంద్రాపురం

బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఆదివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని న్యూ ఎంఐజీలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరిని కలుస్తూ.. కారు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలిత సోమిరెడ్డి, వెంకట్రాంరెడ్డి సతీమణి ప్రణీత రెడ్డి, పటాన్చెరు జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్రెడ్డి, గుమ్మడిదల ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ బాబ్జి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి అండగా వీవీఆర్ ఫౌండేషన్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని పోచమ్మబస్తిలో నివసించే వృద్ధురాలు లక్ష్మి (85) వయోభారంతో ఆదివారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆ పేద కుటుంబానికి అండగా నిలుస్తూ వీవీఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆర్థికంగా అండగా నిలిచిన నాయకుడికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యువజన నాయకులు ఇమ్రాన్, నవీన్‌రెడ్డి, జోగారం, ప్రసాద్, గాంధీ, శ్రీను, కాలనీవాసులు సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన దామరచెరువు గ్రామస్తులు

నవతెలంగాణ-కల్హేర్

మండల పరిధిలోని దామర్‌చెరువు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఆదివారం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ సెట్కార్, డీసీసీబీ ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌గౌడ్, పోచయ్య మాజీ ఎంపీపీ మల్లేశం. సంజీవ రెడ్డి. రాధాకిషన్. రాగుపాతిరెడ్డి గంగా రామ్. దేవదాస్, గోపాల్, సర్దార్ సెట్, వెంకటరెడ్డి ప్రవీణ్గౌడ్ సుదర్శన్. శ్రీకాంత్. సాయిలు సురేష్. తదితరులు పాల్గొన్నారు.



హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-న్యాల్‌కల్

హామీల అమలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఓబీసీ మోర్చ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అలె భాస్కర్ రాజ్ ఆరోపించారు. మండల ంలోని రత్నాపూర్ ఆదివారం బీజేపీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సం దంర్భంగా ఆయన మాట్లాడుతూ.. హామీల పేరుతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. నమ్మి ఓటు వేస్తే.. దేశ ప్రజల వారసత్వ ఆస్తి దోపిడీకి కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బి.బి పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే రేజింతల్, చీకుర్తి గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.బీజేపీ నాయకులు మల్లేష్, ఓంకార్, రేజింతల్ శ్రీకాంత్, పి.శ్రీనివాస్‌రెడ్డి, సంగమేశ్వర్, వీరవర్ధన్‌రెడ్డి, చిన్న తదితరులున్నారు.



హామీలన్నింటినీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే..

నవతెలంగాణ-న్యాల్‌కల్

అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నదని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి.. ప్రతిపక్షాలను ఓడించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, గౌసొద్దీన్, గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

బీజేపీ,బీఆర్ఎస్ పాలనలలో అభివృద్ధి శూన్యం

- నాలుగు నెలల్లోనే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నాం..
- పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను గుర్తిస్తాం..
- మంత్రి దామోదర రాజనరసింహ

నవతెలంగాణ-మునిపల్లి



గత పదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిండ్రు తప్పా అభివృద్ధి చేసిందేవిలేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శించారు. మండల కేంద్రమైన మునిపల్లిలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పదేళ్లలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ బడా నాయకులకు దోచి పెట్టిండ్రు తప్పా.. అభివృద్ధి చేయలేదన్నారు. అందుకు రోడ్లే నిదర్శనమన్నారు. విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని విమర్శించారు. శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన పాఠం చెప్పారని, త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి కూడా గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. బీజేపీ పాలన విభజన, మతపరమైన పాలన అని.. అది మంచిది కాదన్నారు. సమాజంలో హిందూవులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ సమానమే అన్నారు. బేధాలు, విభేదాలు పక్కన పెట్టి ఐక్యంగా బతకాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మండల కేంద్రమైన రాయికోడ్‌కు నేషనల్ స్పోర్ట్స్ కాలేజ్‌ని మంజూరు చేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని సిద్దిపేటకు తరలించి ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. గత పదేండ్ల బీఆర్ఎస్, బీజేపీ పాలనలో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాని కాంగ్రెస్? ప్రభుత్వ వచ్చిన నాలుగు నెలల్లోనే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపించామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మెట్టుకుంటతాండాకు చెందిన గంగారం కూతురి వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, రామ్ రెడ్డి, సాయి గౌండా, శ్రీనివాస్, మారుతి, గంగారం, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-రామచంద్రాపురం

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతినగర్ డివిజన్ ఎం.ఐ.జి కాలనీ బూత్ కమిటీ మెంబర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, చేవెళ్ళ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసానీ వీరేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీల సభ్యులకు ఎన్నికల ప్రచారంలో పాటించాల్సిన నిబంధనల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే పది రోజులపాటు ప్రతి కార్యకర్త గడపగడపకు తిరిగి బీఆర్ఎస్ ఆవశ్యకతను వివరించి, కారు గుర్తుపై ఓటు వేసేలా కృషి చేయాలని కోరారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ కౌన్సిలర్ మోహన్ గౌడ్, నాగమణి, బీఆర్ఎస్ అధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని పిప్రి శంకర్ నాయక్‌తాండా మాజీ సర్పంచ్ కిసాన్ నాయక్ ఆధ్వర్యంలో కాశీరం, బాబు నాయక్, జెపాల్, జీతలాల్, గోవిద్, మాణిక్, ధనరాజ్, నారాయణ, సర్దార్, లక్ష్మణ్, హరిసింగ్, రాము తదితరులు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి సురేష్ షెట్కర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే బార్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత అసోసియేషన్ సభ్యులు ఆనంద్ స్వరూప్ షెట్కార్, బసవరాజ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ గోపాలమ్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని రెండో వార్డు బీసీ కాలనీలో కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాబట్టి హస్తం గుర్తుకు ఓటేసి నీలం మధును గెలిపించాలన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-కోహిర్



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్‌చార్జి ఏ.చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని గుడ్అర్‌పల్లి బడంపేట్, మనీఆర్‌పలి, పర్షపల్లి, సిద్ధాపూర్ గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500కే గ్యాస్ వంటి పథకాలు అమలు చేస్తున్నదన్నారు. కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రామలింగారెడ్డి, హర్షత్, రచయ, నాగేష్, సంగారెడ్డి, రాజు, అమర్నాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు చర్చిల్లో సురేష్ షెట్కర్ కుటుంబ సభ్యుల ప్రార్థనలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని వివిధ చర్చిల్లో మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ కుటుంబ సభ్యులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తమ భర్త గెలుపుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని మెదక్‌డిస్ట్ చర్చి అల్లీపూర్, బాగిరెడ్డిపల్లి చర్చ్, గడి చర్చ్, సెంటర్ చర్చ్, పులిలంకల చర్చ్, లాస్ట్ డేస్ మినిస్ట్రీస్ చర్చ్‌లో సీనియర్ నాయకులు నవీన్ అన్న ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి సురేష్ షట్కార్ భార్య, కూతుళ్లు డాక్టర్ గిరిజ శెట్కర్, సంగీత షట్కర్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ అప్పారావు, సుజన్ పటేల్, సురేష్, ప్రమోద్ కుమార్ ,నరేసు,ధనరాజ్, అవినాష్, ఆశీర్, సమ్మద్, రాములు, రవి కిరణ్, భాస్కర్, రబ్బాని, ఉస్మాన్, అవినసు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి వార్షికోత్సవంలో బోనం ఎత్తుకున్న కత్తి కార్తీక

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి (శీతల దేవి) ప్రథమ వార్షికోత్సవం లో భాగంగా బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ శనివారం రాత్రి నిర్వహించిన బోనాల ఉత్సవాలకు హాజరై అమ్మవారికి బోనం ఎత్తుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. కత్తి కార్తీక గౌడు మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని, సుఖశాంతులు వెదజల్లాలని, పాడిపంటలు, ఆయురారోగ్యాలతో ప్రజలందరూ చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోశల బాల్నర్స్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. .ఆదివారం మండలంలోని యశ్వంతరావుపేట్, మంగళపర్తి, మానేపల్లి, అందుకులపల్లి, ధర్మారం, దామరంచ, తాండా, కుకునూర్, బస్వాపూర్, ఆరెగూడెం, వెల్దుర్తి, చేరిలా,చర్లపల్లి, హస్తాల్పూర్, పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ బిఎసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి తో కలిసి గ్రామ గ్రామాన పర్యటించి వెంకటరామ్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు అనంతరం కుకునూరు గ్రామంలో మాసేపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ పార్టీలో చేరడంతో శాలువతో సన్మానించి అవమానించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించాలి..

నవతెలంగాణ-మెదక్

తీవ్రమైన ఎండలను దష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు సరైన వసతులు కల్పించాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండలు, వడదెబ్బలతో ఉపాధ్యాయులు ఆందోళనలు గురవుతూ డ్యూటీ చేయడానికి జంకుతున్నారని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు, ఇతర పోలింగ్ సిబ్బందికి ఎండలు మండిపోతున్న దష్ట్యా మెరుగైన సౌకర్యాలు కలిపించాలన్నారు. శనివారం ఎన్నికల నిర్వహణలో సిద్దిపేట జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు లుకావత్ రామన్న వడదెబ్బకు గురై మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది చాలా బాధాకరమైన విషయమని, రామన్న మతికి సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలను దష్టిలో ఉంచుకొని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, కూలర్స్, చల్లటి తాగునీరు, ఎండ తగలకుండా తగు ఏర్పాట్లు చేయాలని, వైద్య సిబ్బందిని ఉంచాలాని ఎన్నికల అధికారులను కోరారు.

జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రమేష్

నవతెలంగాణ-కౌడిపల్లి



కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కొండాపురం రమేష్ ను నియమించినట్లు తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రద్ది పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అప్పజెప్పినందుకు సంతోషంగా ఉందని కొండాపురం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా కొండపురం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏ పని అప్పజప్పిన తూచా తప్పకుండా చేస్తానని ఆయన తెలిపారు. ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ దాదాపు 14 స్థానాలు ఎంపీలు గెలవడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్, చిలుముల సుహాసిని రెడ్డి, చిలుముల శేష సాయి రెడ్డి, కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి శ్రీనివాసరావు, ప్రవీణ్ రెడ్డి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రజలకు చేసిందేమీ లేదు..



నవతెలంగాణ-చేగుంట

బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వ పదేండ్ల పాలనలో ప్రజల సంక్షేమం కోసం చేసిందేమీ లేదని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలు అభివద్ధి చెందాలంటే ఆది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందన్నారు. రాజ్యాంగం రక్షించబడాలంటే కాంగ్రెస్ అధికారంలో కి రావాలన్నారు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటేసి మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలంమధు ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీ ఇంటింటా ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-కౌడపల్లి



బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారాన్ని ముంబరం చేశారు. ఆదివారం మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ గౌడ్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్, కుషన్ గడ్డ తండా, నగ్సన్పల్లి, రైలాంపూర్, వెంకట్రావుపేట్, ముట్టాజ్ పల్లి, రాజ్ పేట్, వెంకటాపూర్ఆర్ , తునికి, గ్రామాలలో ఇంటింట ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అయిన వెంకటరామిరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల పురం అధ్యక్షులు గుంజరి ప్రవీణ్ కుమార్, సి డిసి మాజీ చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, సారా కిషోర్ గౌడ్, మాజీ ఎంపిటిసి శంకర్ గౌడ్, సాయ గౌడ్, అమర్ సింగ్, కొండల్ రెడ్డి, శివయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రతాప్ గౌడ్, పెంటా గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పల్లె ఆశయ్య గారి అక్క లక్ష్మి చనిపోవడం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన కాకి రాములు భార్య చనిపోయినందున ఇరువురు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ రావు, లక్ష్మి అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలోఎంపీటీసీ బాల్ రెడ్డి,కిష్టాగౌడ్, బొమ్మేన మల్లేశం,రాగులు బాబు, సిద్దారములు, అశోక్,బుచ్చయ్య , బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థులు..

నవతెలంగాణ-మెదక్



పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థులను డైట్ ప్రిన్సిపల్ రమేష్ బాబు, డివైఎస్ఓ నాగరాజు, ఇంటర్మీడియట్ జేఎల్ బోటనీ స్వర్ణలత, రెంజుకి షటోకాన్ కరాటే క్లబ్ ఆఫ్ ఇండియా ఫౌండర్ అండ్ డైరెక్టర్ నగేష్ లు ఆదివారం మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్ లో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానికోసం నిరంతరం శ్రమించి సమాజంలో ఉన్నతమైన స్థాయిలో నిలవాలని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. అనంతరం పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులు కీర్తిస్వరాజ్, నితన్య సిరి, విలోహిత్, సోఫియా, అగస్త్య, రవళి, కార్తీక్, ప్రణయ్, మణికంఠ, వైష్ణవి, అభిషేక్, సూరజ్, ఉమాదేవి, మణిదీప్ లను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ దినాకర్, అరవింద్, మల్లేష్, గణేష్, పరశురాం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, చిన్న చింతకుంట గ్రామానికి చెందిన వెంకటేష్‌తోపాటు ఆయా గ్రామాలకు చెందిన సుమారు 200 మంది బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్, లలితా నర్సింగ్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, నాయకులు శ్రీనివాస్ గుప్తా, అశోక్, సురేష్ నాయక్, వినోద, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన డప్పు కుమార్ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కౌడిపల్లి

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని దేవులపల్లి గ్రామంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వారికి గ్రామ కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు గ్రామంలో సుమారు 50 మంది బీఆర్ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సందర్భంగా మదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాతవారిని కొత్తవారిని కలుపుకుంటూ వెళ్లాలని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని మన ముదిరాజ్ బిడ్డ నీలం మధు పార్టీ గౌరవించి ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగిందని గ్రామంలో అన్ని కుల మతాలు ఏకమై నీలమదు ముదిరాజును ఓటు వేసి గెలిపించి పార్లమెంటుకు పంపియాలని రాహుల్ గాంధీకి ప్రధాని చేయడమే లక్ష్యంగా బూత్ స్థాయిలో కార్యకర్తలు



కషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలువుల నరసింహారెడ్డి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సత్య గౌడ్. దేవలపల్లి నర్సింహారెడ్డి. మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్ చంద్రం దుర్గ గౌడ్, కౌడిపల్లి మాజీ సర్పంచ్ శివాంజనేయులు. శ్రీనివాస్‌రావు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, పర్వతాలు, హనుమాన్ల రాములు, ప్రకాష్, కోడపాక రవి, నాయకులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు



ప్రమాదంలో మరణించిన కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రాన్ని చెందిన పేపర్ బాలరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు విషయం తెలుసుకున్న వాసవి క్లబ్ మాజీ జోన్ చైర్మన్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయితే పరంజ్యోతి ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి 50 కేజీల బియ్యం నేరుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధి రాములు, మురళి, వెంకట్, అయిత రఘురాములు, పంచాక్షరి, తదితరులు పాల్గొన్నారు.



కల్వకుంటలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అని అన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వారసుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కోరుతున్నావన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట మాజీ పిఎసిఎస్ చైర్మన్ తమన్న గారి మధుసూదన్ రెడ్డి , రావి పల్లి మహేందర్ రెడ్డి, రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సజీవంగా కమ్యూనిస్ట్ సిద్ధాంతం..

- మతం మత్తు మందు అని చెప్పిన వ్యక్తి కారల్ మార్క్స్
- మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యం
- సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకష్ణ, జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం

నవతెలంగాణ-మెదక్

కమ్యునిస్ట్ సిద్ధాంతం నేటికీ సజీవంగా కొనసాగుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకష్ణ, మెదక్ జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శి ఎ. మల్లేశం పేర్కొన్నారు. ప్రపంచ మేధావి, తత్వవేత్త కారల్ మార్క్స్ 206 వ జయంతి సందర్భంగా ఆదివారం మెదక్ పట్టణంలోని కేవలం కిషన్ భవన్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్ల్ మార్క్స్ కు నిజమైన నివాళి అర్పించడమంటే దోపిడీకి వ్యతిరేకంగా వ్రాయడం ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. 1885లోనే కారల్ మార్క్స్ పెట్టుబడి గ్రంథం రాసి ప్రపంచానికి అందజేశారన్నారు. కమ్యూనిస్టు ప్రణాళికకు నేటికీ పెద్ద విలువ ఉందన్నారు. పెట్టుబడిదారీ దేశాల్లో ఇప్పటికీ ఆర్థిక సంక్షోభాలు ఏర్పడినప్పుడు దాన్ని ఏ రకంగా అభివద్ధి వైపు నడిపించాలనే విషయాన్ని మార్క్స్ గుర్తించాడన్నారు. 2005లో ఆర్థిక సంక్షోభం ఏర్పడితే పరిష్కారం ఎట్లా కనుక్కోవాలో ప్రపంచ పెట్టుబడుదారులందరూ గ్రంథాలయాలకు వెళ్లి పెట్టుబడి గ్రంథాన్ని అధ్యయనం చేశారన్నారు. ఆ గ్రంథానికి అప్పట్లోనే ఎంత



విలువ ఉందో అర్థం అవుతుందన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం నేటికీ సజీవంగా కొనసాగే పరిస్థితి ఉందన్నారు. ఆనాడే కారల్ మార్క్స్ మతం మత్తుమందు అని చెప్పాడన్నారు. అది ఇప్పుడు భారతదేశంలో రుజువుతుందన్నారు. బిజెపి మతం అనే మత్తుమందును వాడుకొని భారతదేశ ప్రజల మీద నీచ రాజకీయాలు చేస్తుందన్నారు. కారల్ మార్క్స్ కు నిజమైన నివాళి అర్పించడం అంటే మతోన్మాదానికి వ్యతిరేకంగా, శ్రమదోపిడికి వ్యతిరేకంగా పోరాటమే కారణం అని తెలిపారు. మెదక్ పట్టణంలో అందుకు కేవల్ కిషన్ భవనాన్ని ఏర్పాటు చేసి అనేక సామాజిక ఉద్యమాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఆయన ఆదర్శాలను సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని కరోనా సమయంలో ప్రజలకు కేవల్ కిషన్ భవన్ ను హెూం క్వారెంటైన్ చేసి ఎంతోమంది ప్రజలకు సేవలు అందించిన చరిత్ర ఉందన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ ఎలా జరుగుతుందో అదనపు సిద్ధాంతాన్ని కనుక్కున్న మహా మేధావి కారల్ మార్క్స్ అన్నారు. దోపిడీ ఉన్నంతకాలం ఆకలి ఉన్నంతకాలం ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టులు పోరాటం చేస్తుందన్నారు. దోపిడీ లేని రాజ్యాలు ప్రపంచంలో ఏర్పడినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించడం అవుతుందన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో పోరాడితే పో యేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అంటూ ప్రజలలో విప్లవ చైతన్యం తేవాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎని ్నకల్లో మతోన్మాద బిజెపిని ఓడించి, ప్రజాస్వామ్య, లౌకిక విలువలను కాపాడే ఇండియా కూటమిని బలపరచాలని, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మతోన్మాద బిజెపిని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పా ర్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బసవరాజు, మల్లేశం, నర్సమ్మ, నాయకులు అజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించాలి..

నవతెలంగాణ-మెదక్

బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమిని ఓడించి, కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమిని గెలిపించాలని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం అన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలోని కేవలం కిషన్ భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్)18వ లోక్ సభ ఎన్నికల ప్రణాళికను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..18వ లోక్ సభ 2024 ఎన్నికలు ఇప్పటికే డిక్లేర్ అయినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రెండు దపాల పోలింగ్ పూర్తయిందని, జూన్ 4న ఓట్ల లెకింపు జరగబోతుందన్నట్లు తెలిపారు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సిపిఎం పార్టీ దేశ ప్రజలకు పిలుపునిస్తూ ఒక ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత పదేళ్ల పరిపాలనలో మన దేశాల్లో ప్రజాసామిక విలువలు అస్తిత్వ సంక్షోభంలో చిక్కుపోయిన నేపథ్యంలో లోక్ సభ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగానికి మూల స్తంభాలైన లౌకికత్వం, ప్రజాస్వామ్యం, ఆర్థిక సవలంబన, సమైక్య భావన, సామాజిక న్యాయం ఈ నాలుగింటిని మోడీ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ధ్వంసం చేసుకుంటూ వస్తుందన్నారు. పార్లమెంటులో ఉన్న మంద బలాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగ సంస్థలను అడ్డగోలుగా దుర్వినియోగం చేస్తూ మతోన్మాద ప్రభుత్వంగా బీజేపీ మారిందన్నారు. ప్రతి పౌరునికి నచ్చిన మతాన్ని అనుసరించే హక్కుని, ఏ మతాన్ని అనుసరించకుండా ఉండే హక్కుని రాజ్యాంగం కల్పించిందన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం ఒక్క హిందూ మతాన్ని మాత్రమే ఆచరించాలి, ప్రోత్సహించాలి అనే రీతిలో వ్యవహరిస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ రాజకీయాలను మతంతో ముడి పెట్టరాదన్న రాజ్యాంగ సూత్రాన్ని తుంగలో తొక్కేసిందన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ పౌరసత్వ సవరణ చట్టం సంబంధించి నియమావళి విడుదల చేయడం ఓటర్లను వాడుకోవడానికి ఉద్దేశించిందన్నారు. స్వయంగా నరేంద్ర మోడీ ప్రభుత్వమే రోజుకు 178 రూపాయలు



ఇస్తే సరిపోతుందని చెప్పుందని తెలిపారు. వీటన్నిటిని ప్రతిఘటిస్తూ దేశ ప్రజలకు భవిష్యత్తులో ప్రత్యామ్నాయన్ని రూపొందిస్తూ సీపీఐ(ఎం) ఎన్నికల ప్రణాళికను రూపొందించిందన్నారు. రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ పద్నాలుగు లోక్ సభలో ప్రజలు బిజెపిని ఓడించి నౌక శక్తులకు పట్టం కట్టాలని వామపక్ష శక్తులను గెలిపించాలని ప్రజానీకానికి పిలుపునిస్తున్నామన్నారు. దేశంలో అనేక ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలు ఇప్పటికే కేరళలోని వామపక్ష ప్రభుత్వం చేసిందన్నారు. ప్రభుత్వ పరిపాలనను మతాన్ని ఎల్లప్పుడూ విడదీసి చూడాలని రాజ్యాంగ మౌలిక సూత్రాలకు సీపీఐ(ఎం) కట్టుబడి ఉందన్నారు. స్వామినాథ కమిషన్ సిఫార్సులు మేరకు సిద్ధంగా ఉత్పత్తులకు కనీస మద్దతు కల్పించి ఆహార భద్రతకు పూచి కల్పిస్తుందన్నారు. వ్యవసాయ సంక్షోభాన్ని తిప్పి కొట్టడానికి ఆహార ఉత్పత్తి పెంచడా నికి రైతులు పెంచడానికి సిపిఎం పార్టీ నిర్మాణాత్మక కషి చేస్తుందన్నారు. ఆకలిలేని భారతదేశం ఏర్పడడానికి సిపిఎం పని చేస్తుందన్నారు. ఈ ప్రణాళిక ఆధారంగా సీపీఐ(ఎం) ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ఎన్డీఏ కూటమి బిజెపిని ఓడించి, ఇండియా కూటమి గెలిపించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి బసవరాజు, నర్సమ్మ, నాయకులు అజయ్, సత్యం పాల్గొన్నారు.

రేపటి సీఎం సభ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కౌడిపల్లి

రేపు జరగబోయే సీఎం సభ విజయవంతం చేయా లని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లూరి శ్రీనివా సరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సాపూర్ లో మంగళవారం నాడు జరిగే సీఎం సభకు గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు. గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అత్యధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని అది కార్యకర్తల బాధ్యత అని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరం చేసి కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఒక్కరు కషి చేయాలని ఆయన తెలిపారు. అధికారంలోకొచ్చి ఆరు నెలలు అయినా ఐదు గ్యారెంటీలను అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఆగస్టు 15 కల్లా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపిన ప్రతిపక్షాలు దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చెందారు. 500 కే గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు మిగతా డబ్బులు బ్యాంక్ ఖాతాలలో జమవుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

బీఆర్ఎస్ భవిష్యత్తు ప్రశ్నార్థకం

నవతెలంగాణ-మనోహరాబాద్



కనీసం రెండు దశాబ్దాల సుదీర్ఘకాలం తెలంగాణను పరిపాలించవలసిన తెలంగాణ రాష్ట్ర సమితి అలియాస్ భారతీయ రాష్ట్ర సమితి 9 ఏళ్లకే ప్రజా వ్యతిరేకతను చవి చూడడం స్వయంకత అపరాధం. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు ఉన్నట్లే బీఆర్ఎస్ పతనానికి ఉన్నాయి. ఊబిలో ఇరుక్కున్న వారు ఎంత ఎక్కువ కదలికలు చేస్తే అంత ఎక్కువగా ఊబిలో కూరుకుపోయే అవకాశం ఉంటుంది. అలాగే బీఆర్ఎస్ పార్టీ, నాయకత్వం ఆచితూచి అడుగులు వేయాల్సిన సమయంలో ఇష్టం వచ్చినట్టుగా, అనాలోచితంగా మాట్లాడనట్టయితే, చర్యలు చేసినట్లయితే కించిత్ ప్రయోజనం జరగడం అటుంచి నష్టపోయే అవకాశం ఉంది. గత నాలగు నెలలుగా బీఆర్ఎస్ అధిష్టానాన్ని దాని పనితీరును గమనించినట్టయితే ఓటమి నుండి ఎలాంటి పాఠాలు మచ్చుకు కూడా నేర్చుకున్నట్టు కనిపించడం లేదు. పైగా కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, లిక్కర్ స్కామ్ లో కవిత అరెస్టు, ప్రతీ స్కీవులో ఒక స్కామ్ బయటపడడంతో ద్వితీయ స్థాయి నాయకులందరూ తమ భవిష్యత్తు కోసం దారులు వెత ుక్కుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, విద్యావ ంతులు, మేధావులు బీఆర్ఎస్ కు ఏనాడో దూరమయ్యారు. పైగా కాంగ్రెస్, బిజెపిల మాదిరిగా ఎలాంటి సైద్ధాంతిక పునాదిలేని బీఆర్ఎస్ మనుగడ రానున్న రోజుల్లో సంక్షోభంలో పడబోతున్నది. నీరు పల్లమెరిగినట్టు రాజకీయ అధి కారం లేని చోట నుండి అధికార బలం ఉన్న చోటికి నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు చల్లగా జారుకోవడం ప్రకృతి పరమైన సత్యమే. లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు భారీగా భంగపాటు తప్పేలా లేదు. కాంగ్రెస్, బిజెపిలను కాదనుకొని బీఆర్ఎస్ కు ఓటు 'ఎందుకు' వేయాలో హేతుబద్ధమైన కారణాలు ఏమీ లేవు. కారణాలను అన్వేషించి లేదా సష్టించి పార్టీని రక్షించుకోవాలనే చిత్తశుద్ధి, చొరవ అధినాయకత్వంలో అసలే కనిపించకపోవడం విచిత్రంగా ఉంది. కల్వకుంట్ల కుటుంబం లోక్సభ ఎలక్షన్లో ఒకరు అంటే ఒక్కరైనా పోటీలో నిలబడకపోవడం పార్టీ పట్ల వారికున్న నిబద్ధతను సూచిస్తున్నది. బీఆర్ఎస్‌ఉనికి అనివార్యతను నొక్కి చెప్పగలిగే తీరికా, ఓపికా వారికి లేక పోవడం చూస్తుంటే జాలేస్తుంది. బంగారు తెలంగాణ అనే కల్పిత భ్రమలో ప్రజలను ఉంచినట్టే ముఖ్యులమని చెప్పు కునే నాయకులు తామింకా అధికారంలోనే ఉన్నట్టు భ్రమి ంచడం అసలు సిసలైన విషాదం. అందుకే ప్రజలు వీరికి ఇంకా "బలుపు" తగ్గలేదని భావించడంలో ఆశ్చర్యమేముంది?.

కాంగ్రెస్ లో చేరిన కొంగోడు పీఏసీఎస్ చైర్మన్ కపాకర్ రెడ్డి

నవతెలంగాణ- కొల్చారం

బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంగోడు పిఎసిఎస్ చైర్మన్ కపాకర్ రెడ్డి ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈసందర్భంగా కపాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలు నచ్చక కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి



ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమవంతు కషి చేస్తానని తెలిపారు.

నిర్మానుష్యంగా నిజాంపేట రోడ్డు

బానుడి భగభగలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో నిత్యం రద్దీతో ఉండే రోడ్డు నిర్మానుష్యంగా మారింది. దాదాపు 15 రోజుల నుండి ఎండలు ఈ విధంగానే దంచి కొడుతున్నాయి . ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండలు విపరీతంగా కొడుతున్నాయి. వ్యాపారాల నిమిత్తము చుట్టు ముట్టు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వస్తుండేవారు ఎండలు తీవ్రంగా ఉండడంతో ఒక్కసారిగా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని వేడి గాలులు కూడా విపరీతంగా ఈస్తున్నాయి. ఇండ్లలో నుండి ఎవరు కూడా బయటకు రావొద్దని అధికారులు సూచనలు చేస్తున్నారు. 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండ డం తో ప్రయాణికులు ఎవరు ఇతర గ్రామాలకు ప్రయా ణం చేయడం లేదు. ఆటో నడిపే వారికి రోజుకు ఒక్క ట్రిప్పు కూ డానడవడం లేదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రమైన కొల్చారం తోపాటు కొంగోడ్, జలాల్పూర్, పోతిరెడ్డిపల్లి, అంసానిపల్లి, వసురాంతాండ, వెంకటాపూర్, పోతంశెట్టిపల్లి, గిరిజన తండాల్లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం గడపగడపకు వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా కొంగోడు గ్రామంలో పెద్దమ్మ టెంపుల్, మల్లన్న ఆలయం వద్ద కొబ్బరికాయలు కొట్టి ఆనవాయితీగా ఈశాన్యం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసమే పోరుడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై వివరిస్తూ మహిళలను కోరడం జరిగిందన్నారు. ప్రజల నుంచి ప్రభుత్వం పై మంచి స్పందన లభిస్తుందన్నారు. గతం కంటే ఈసారి మెరుగైన ఆదిక్యం ఇచ్చి నీలం మధు ముదిరాజ్ ను మెదక్ గడ్డపై గెలిపిస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగలగరి మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, గంప లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ స్వామి, లక్ష్మయ్య, యాదగిరి, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ బండి మల్లేశం, మాజీ ఎంపీటీసీ నారాయణ, రంగంపేట పిఎసిఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చందు, రాజు, ఏసురాజు, మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు, సత్యనారాయణ, నాగరాజు, రవీందర్, సుధాకర్, ప్రవీణ్, బొగ్గుల నర్సింలు, ఆది నాగేశ్వరరావు, అంసానిపల్లి పిఎసిఎస్ చైర్మన్ మన్నె రాములు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రాం రెడ్డికి అండగా ఉంటాం : పద్మశాలీలు



నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న వెంకటరామిరెడ్డి విజయానికి కృషి చేస్తామని సిద్దిపేట పట్టణ, రూలర్ పరిధిలోని పద్మశాలీలు తెలిపారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ వెంకట్రాంరెడ్డి వద్ద కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని తెలిపారని, పద్మశాలీల అభివద్ధికి ఆ ట్రస్ట్ సహకారం ఉంటుందన్నారు. పద్మశాలీలు కెసిఆర్, హరీష్ రావులకు 43 సంవత్సరాలుగా అండగా ఉంటూ, వారిని గెలిపిస్తున్నారని, ఇప్పుడు కూడా వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పద్మశాలి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్, సలహాదారు గుండు భూపేష్, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బూర మల్లేశం, పట్టణ అధ్యక్షులు కాముని రాజేశం, ప్రధాన కార్యదర్శి చేర్యాల మల్లికార్జున్, చేర్యాల వెంకన్న, గోనె కష్టారి, శ్రీధర్, విట్టల్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది

- అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ , తహసిల్దార్ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదాని, అర్హులైన అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ , తహసిల్దార్ రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని 5 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ , తహసిల్దార్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మే 13న నిర్వహించే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు. ఉద్యోగులకు సెలవు ప్రకటించినందున అందరూ విధిగా ఓటు వేసి 100% నమోదు అయ్యేటట్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి రుక్మిణి, సీనియర్ అసిస్టెంట్ పర్వీజ్, ఎన్నికల శిక్షణ మాస్టర్ ట్రైనర్స్ వాసుదేవారెడ్డి, చంద్రశేఖర్, సంపత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, మున్సిపల్ సిబ్బంది మహేష్, హరిప్రసాద్ కష్ణ, జెగ్మల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సిపిఐ(ఎం) మద్దతుతో కాంగ్రెస్ కు బూస్ట్

నవ తెలంగాణ - సిద్దిపేట

మెదక్ లోకసభ కు జరుగుతున్న ఎన్నికలలో సిపిఐ (ఎం) పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీకి బూస్ట్ లభించిందని చెప్పవచ్చు. ఇప్పటివరకు మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బి ఆర్ఎస్, బిజెపి మధ్య పోటీ ఉన్నట్లు ప్రచారం జరిగినప్పటికీ సిపిఐ(ఎం) నీలం మధుకు సంపూర్ణ మద్దతును ప్రకటించడంతో వీరు ఓట్లు నిర్ణయాత్మకం కానున్నాయి. మెదక్ లోకసభ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఇందులో ఆరు నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మెదక్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన రోహిత్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ ఏడు నియోజకవర్గాలలో సిపిఐ (ఎం) పార్టీకి ఒక ప్రత్యేకమైన, నిర్దిష్టమైన క్యాడర్ ఉంది, దీంతో మెదక్ లోకసభ కు పోటీ చేస్తున్న అభ్యర్థులకు వీరు ఓట్లు నిర్ణయాత్మకం కానున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

నియోజకవర్గాలలో చేరికలతో ప్రభావం...

మెదక్ లోకసభ నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో ఈ మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, పటాన్ చెరు, సంగారెడ్డి, నియోజకవర్గలలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. మెదక్ అసెంబ్లీకి మాత్రం కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అన్ని నియోజకవర్గాలలో వివిధ పార్టీల నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ చేరికలు కాంగ్రెస్ అభ్యర్థికి కలిసివచ్చే అవకాశాలు ఉన్నాయి. మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు అన్నచందంగా కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు సిపిఐ (ఎం) మద్దతు మరింతగా కలిసివచ్చే అంశంగా భావిస్తున్నారు.

సిపిఐ (ఎం) కు ప్రత్యేకమైన క్యాడర్...

కార్మికుల పక్షాన ఏ సమస్య ఉన్న తాను ఉన్నానంటూ వారికి మద్దతుగా ఉండే పార్టీ సిపిఐ (ఎం). ప్రభుత్వ, ప్రవేట్ రంగాలలో, పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల పక్షాన పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ (ఎం). మెదక్ లోకసభ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ఏ పార్టీ వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ సిపిఐ (ఎం) కు ఒక ప్రత్యేకమైన క్యాడర్ ఉందని చెప్పుకోవచ్చు. రాష్ట్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంటే గ్రామ స్థాయిలో ఉన్న నాయకులు కూడా



వారు చెప్పిన నిర్ణయాన్ని తూచా తప్పకుండా పాటిస్తారు. వీరి ఓట్లు అభ్యర్థులకు కీలకం కానున్నాయని, వారి గెలుపు ఓటములపై ప్రభావం చూపే అవకాశం ఉందని చెప్పవచ్చు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట

మే 13న జరుగు పోలింగ్ లో ఓటర్లందరు భారీసంఖ్యలో పోలింగ్ బూత్‌లకు వచ్చి మీ యొక్క ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మను చౌదరి ప్రజలను కోరారు. లోకసభ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఓటరు శాతం పెంచేందుకు సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రామ్ కార్యకలాపాల్లో ఆదివారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళశాల మైదానంలో 5కే రన్ కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్, సైక్లింగ్ క్రీడాకారులు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఓటర్ అవేర్నెస్ కార్యక్రమానికి స్వయంగా గీత రచన, స్వర కల్పన చేసిన గజ్వేల్ పట్టణానికి చెందిన రాయరావు విశ్వేశ్వరరావు , బందానికి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీప్ కార్యకలాపాలలో ఈ రోజు 5కే రన్ నిర్వహించినట్లు తెలిపారు. ఏ ఒక్కరు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, జిల్లాలో గల ఓటర్లందరిని కోరుతున్నానని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి జయదేవ్ ఆర్యా, తహసిల్దార్లు, మునిసిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, డిగ్రి కళాశాల లెక్చరర్లు, డీఆర్డీఏ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పాలని.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని లద్నూర్,ధర్మారం,మర్మముల,సలాక్ పూర్, నర్సాయపల్లి, గాగిల్లాపూర్, బైరాన్ పల్లి, వల్లంపట్ల, వంగపల్లి, రేబర్తి, మద్దూరు, గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు, మాజీ ముఖ్యమంత్రిగా పనిచేసిన కెసిఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి తనకు ఇష్టం వచ్చినట్లు నోటికి ఏది వస్తే అదే మాట్లాడుతున్నాడని ఆయన తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన తెలిపారు. జనగామ ఎమ్మెల్యేగా తనను ప్రజలు గెలిపిస్తే కొమ్మూరి ప్రతాపరెడ్డి జీర్ణించుకుంటలేడని ఆయన తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచానని కొమ్మూరి తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఆయన తెలిపారు. నూతన ఓటర్లను దొంగ ఓటర్లుగా కొమ్మూరి ప్రతాపరెడ్డి చూస్తున్నాడని.అతనికి కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో నూతన ఓటర్లు ఓట్లతో బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు.భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశంను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కష్టారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, నందన బోయిన నరసింహులు, గూళ్ల సత్య కళ, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వంగా భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచులు జీడి కంటి సుదర్శన్, ఊట్ల రవీందర్ రెడ్డి, బద్దిపడగ లలిత, బొల్లు కష్ణవేణి చంద్రమౌళి, గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, పి ఎస్ సి ఎస్ డైరెక్టర మేక మల్లేశం,



మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్,గ్రామ శాఖ అధ్యక్షులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి.(ఈ యాడ్ న్యూస్)

- దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



నవతెలంగాణ-రాయపోల్

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మార్పు కోసమే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టం జరిగిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో మామిడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.వారి సమక్షంలో బేగంపేట మాజీ సర్పంచ్ తీగుళ్ల లచ్చయ్య తోపాటు పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15 లోపు రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే వచ్చే వాన కాలంలో వడ్లకు రూ.500 లు బోనస్ ఇస్తామని భరోసా కల్పించారు. రాష్ట్రంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలో అమలు చేశామని మిగతా గ్యారెంటీలు కూడా అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో లేని టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే ఎందుకు పనికి రాకుండా పోతుందన్నారు. అబద్దాలతో మాయమాటలు చెబుతున్న బిజెపికి ఓటు వేస్తే వృధా అవుతుందని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తప్పేట సుధాకర్, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, చేగుంట ఎంపీపీ శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కనకయ్య, నాయకులు రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్, మండల అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో నీలం మధు గెలుపు ఖాయం

నవతెలంగాణ -గజ్వేల్

మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం కొడకండ్ల , రిమ్మనగూడ గ్రామాల్లో నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను ఐదు పథకాలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దేనని కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. మతతత్వాన్ని రెచ్చగొట్టే బిజెపికి కుటుంబ పాలనలో భూకబ్జాలకు పాల్పడిన బిఆర్ఎస్ ను ప్రజలు బొంద పెట్టాలన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి గజ్వేల్ కి వచ్చినప్పుడు 5 వేల డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని రెండుసార్లు ముఖ్యమంత్రిగా గెలిచిన కేసీఆర్ నియోజకవర్గంలో ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చారో శ్వేతా పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్ల వెడల్పు భాగంగా ఇండ్లు నష్టపోయిన బాధితులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేశారని యాదగిరి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి గహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు అమలవుతున్నాయని ఆగస్టు 15 వరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజలు నమ్మకంతోని మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో భారీ ఎత్తున ఓట్లు వేసి నీలం మధు ను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షుడు బయ్యారం మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది బెజగామ గోపాలరావు కొడకండ్ల మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి రిమ్మనగూడ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, గజ్వేల్ మహేష్, మాధవరావు అంజి యాదవ్ న్యాయవాది అశోక్ రెడ్డి, ఎన్నేలి స్వామి, వెంకట్ నరసింహారెడ్డి , సతీష్ రెడ్డి కరుణాకర్ అమరేందర్ రెడ్డి సుఖేందర్ వెంకట్ రెడ్డి , శ్రీగిరి పల్లి కుమార్ , పొట్ట మల్లేశం కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ -జగదేవపూర్

జగదేవపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1992 - 93 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి వారి గురువులు తెలుగు ఉపాధ్యాయులు వెంకటరాములు, ఆంగ్ల ఉపాధ్యాయులు ఆంజనేయులు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకున్న మీరు ఉన్నత స్థాయికి ఎదగడం చాలా ఆనందంగా ఉందని మిమ్మల్ని చూస్తుంటే మాకు గత స్మృతులు గుర్తుకొస్తున్నాయని తెలియజేస్తూ మీ అందరికీ మా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమం చాలా బాగా ఏర్పాటు చేశారు అని అభినందించారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండాలని తెలియజేశారు. పూర్వ విద్యార్థులందరూ చాలా ఉత్సాహంగా ఆనందంగా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీధర్, రవీందర్ రెడ్డి, ఫణీధర్,నగేష్, భాస్కర్, నాగిరెడ్డి, వారి పదవ తరగతి స్నేహితులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

ఆ మూడు పార్టీలను ఓడించండి

- ఎవరికి ఓటేస్తే అవినీతి జరగదో ఆలోచించండి
- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య

నవతెలంగాణ-కొమురవెల్లి

భువనగిరిలో నిలబడ్డ మూడు పార్టీల ఎంపీ అభ్యర్థులు వాళ్ళ ఆస్తులను ప్రభుత్వానికి రాసిచ్చి ప్రజల ఓట్లు అడిగే దమ్ముందా అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య ప్రశ్నించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం పోసాన్ పల్లి గ్రామంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు బక్కెల్లి బాలకిషన్, ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య, సత్తిరెడ్డి లు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే నిజాయితీ నిష్పక్షపాతంగా వ్యవహరించే నాయకులే పార్లమెంట్ కి వెళ్లాలని అలాంటి వాళ్లని ప్రజలు ఎన్నుకోవాలని సూచించారు. 70 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న పాలకులు దేశ ప్రజల సంపదను లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారని మండిపడ్డారు. దోచుకున్న డబ్బులను ఓట్ల కొరకు ప్రజలకు థాయిలాల రూపంలో ఇస్తూ అధికారాన్ని దక్కించుకుంటే పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నాళ్లకు న్యాయం జరగదని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బున్నోడి గుప్పిట్లో ప్రభుత్వం ఉంటే ఉంటే ఆస్తిపరులకే మద్దతుపలుకుతాడని ఇన్నాళ్లుగా పార్లమెంట్ లో అసెంబ్లీలలో అదే జరుగుతుందని దానికి చరమగీతం పాడాలంటే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడి ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భువనగిరిలో నిలబడ్డ ఎంపీ అభ్యర్థులకు ప్రజలకు సేవ చేయాలని ఆలోచన ఉంటే తన దగ్గర ఉన్న ఆస్తులన్నీ ప్రభుత్వాలకు రాసిచ్చి ప్రజాక్షేత్రంలో నిలబడి గెలవాలని సవాలు విసిరారు. పోరాటాలే జీవితాలుగా, ప్రజా సమస్యల పరిష్కారమే పనిగా, నిజాయితీగా జీవించడం కోసమే సిపిఎం పార్టీలో ఉంటూ బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతుకై ప్రతిరోజు నినదిస్తున్నామని, మాలాగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే రాజకీయ నాయకులు ఎవరో దమ్ముంటే చెప్పాలన్నారు. భువనగిరిలో సిపిఎం ను గెలిపిస్తే



దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వాలను నిలదీసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దేశ రాజకీయాలలో మార్పు కోసం భువనగిరి ఓటర్లే నాంది పలకాలని పిలుపునిచ్చారు. దేశంలో మోది మళ్ళీ గెలిస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, రాజ్యాంగాన్ని మార్చి, మత కల్లోలాలు సష్టించి, దేశ ప్రజల సంపదను దొడ్డిదారిన ఆదానీ, అంబానీలకు దారా దత్తం చేస్తారని అలాంటి మోదిని ఓడించడమే ధ్యేయంగా ప్రజా తీర్పు ఉండాలన్నారు. దేశాన్ని 70 ఏళ్ల పాలించిన కాంగ్రెస్, రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన కేసీఆర్ ప్రజల సంపదను దోచుకుని ఓట్ల కొరకు కల్లబొల్లి మాటలు చెబితే తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.సిపిఎం పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రశాంత్, మల్లేశం, స్వామి, నరేందర్, కనకయ్య పాల్గొన్నారు.

భూంపల్లి లో పలు బాధిత కుటుంబాల పరామర్శ

- తెలంగాణ ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరు దొడ్డి

అక్బురుపేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల ఎల్లవ్వ మరణించిన విషయం తెలుసుకొని తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్థానిక ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్ తో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థికసాయం అందజేశారు.అలాగే భూంపల్లి గ్రామానికి చెందిన బోయిని నరేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా నరేష్ కుటుంబాన్ని పరామర్శించారు.మెరుగైన వైద్యం తీసుకోవాలని ఏదైనా అవసరం తనవంతు సమయం అందిస్తానని వారి కుటుంబానికి భరోసా కల్పించారు.బక్కి వెంకటయ్య తో పాటు పరామర్శించిన వారిలో మాజీ ఉప సర్పంచ్ పర్స స్వామి నాయకులు రాచకొండ రంజిత్ దోమకొండ నరేష్ సన్నిత్ పెండ్యాల రాంచంద్రం సత్యనారాయణ తో పలువురు ఉన్నారు.

చేతి' అందిస్తూ..'చేతి' గుర్తంటూ..

- మండల కేంద్రంలో ఇంటింటా వెలిచాల సతీమణి రేఖ ప్రచారం

నవతెలంగాణ-బెజ్జంకి

'చేతి'అందిస్తూ..'చేతి'గుర్తును మరువద్దంటూ కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సతీమణి రేఖ మాజీ సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలతో విస్తతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది.దేశంలో ప్రజా స్వామ్య పరిరక్షణకు,ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలందరూ ముక్త కంఠంతో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేయ్యాలని..మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని వెలిచాల రేఖ ఆనందం వ్యక్తం చేశారు.ప్రజలందరూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాలకు ఓటేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.నాయకులు పోలిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,అక్కరవేణి పోచయ్య,రొడ్డ మల్లేశం, ఐలేని శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుల



నర్సయ్య,తిప్పారపు మల్లేశం,బొనగం లక్ష్మి నారాయణ,డీవీ రావు,కొండ్ల వెంకటేశం,దోనే శ్యాం,నాగారాజు,సంగ రమేశ్,ఇస్కిల్ల ఐలయ్య,జెల్లా ప్రశాంత్,కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

లిచీలాపూర్,గుగ్గీల్లలో..

కరీంనగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని మండల పరిధిలోని చీలాపూర్,గుగ్గీల్ల గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ఎన్నికల మేనిఫెస్టోతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.నాయకులు శానగొండ శ్రవణ్, తిప్పరవేణి బాబు, బోయిని ప్రశాంత్,అయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ముదిరాజులకు సముచిత గౌరవం

- నీలం మధు ముదిరాజ్ అభ్యర్థిత్వం చారిత్రాత్మకం
- జాతి ద్రోహులను భవిష్యత్తు తరాలు క్షమించవు
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్

నవతెలంగాణ-వర్గల్

ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం దక్కగా, నీలం మధు ముదిరాజ్ అభ్యర్థిత్వం చారిత్రాత్మకమని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం వర్గల్ లో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీరాం నర్సింలు ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ముదిరాజులకు ఇది పరీక్షా సమయమని, ఇకనైనా మేల్కొని బానిస బతుకుల నుండి బయటపడాలని స్పష్టం చేశారు. జాతిని గౌరవించే కల్మషం లేని ముదిరాజ్ బిడ్డ నీలం మధు ముదిరాజును గెలిపించుకొని భావితరాలకు బంగారు బాటలు వేద్దామని చెప్పారు. ముదిరాజులు ఐక్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాల్సి ఉందని, లేకుంటే జాతికి ద్రోహం చేసిన వాళ్లమవుతామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎంఆర్ ట్రస్ట్ ద్వారా సేవలను విస్తతం చేసిన మధు ముదిరాజ్ ఒక వ్యక్తి కాదని, శక్తిగా భావించాలని కోరారు. ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు లల్లా ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి ముదిరాజ్, ముదిరాజ్ జేఏసీ చైర్మన్



గుంటుకు శ్రీనివాస్ ముదిరాజ్, వర్గల్ ఉప సర్పంచ్ రమేష్ ముదిరాజ్, ఆయా మండలాల బాధ్యులు గణేష్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, జోగి రవి ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, కష్ణమూర్తి ముదిరాజ్, వెంకటయ్య ముదిరాజ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నీలం మధు ముదిరాజ్ కు మెదక్ పార్లమెంట్ నుండి అవకాశం ఇవ్వగా, గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ముఖ్యంగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి, బిసి డి నుండి ఏ కు రిజర్వేషన్ మార్పు తదితర పరిష్కరించుకోవాల్సి ఉందని, దీనిని దష్టిలో పెట్టుకొని సంఘటితంగా ముందుకు సాగితేనే ప్రయోజనం ఉంటుందని, లేనిపక్షంలో గోసపడతామని అన్నారు. బావి తరాలను దష్టిలో ఉంచుకొని నీలం మధు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుద్దామని, మద్యం, డబ్బులకు అమ్ముడు పోకుండా జాతి బిడ్డను కాపాడుకుందామని స్పష్టం చేశారు. ఎవరికి తలవంచకుండా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ముదిరాజ్ జాతి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు మాణిక్యం ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, నానపురం నర్సింలు ముదిరాజ్, స్వామి ముదిరాజ్, లింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నతమైన భవిష్యత్తు..

- డాక్టర్ దారం అశోక్ రెడ్డి
- పదిలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థిని అపరంజి
- రూ.10 వేలు ప్రోత్సాహకంగా నగదు అందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

విద్యతోనే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని..ప్రతి విద్యార్థి చదువులో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలని కరీంనగర్ ఏఆర్ ప్లాస్టిక్ సర్జరీ ఆస్పత్రి డాక్టర్ దారం అశోక్ రెడ్డి సూచించారు.మండల పరిధిలోని కల్లేపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పబ్బతి అపరంజి పదిలో 9.5 జీపీఏ ఉత్తీర్ణత సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది.ఆదివారం కరీంనగర్ లోని ఏఆర్ ఆస్పత్రి యందు డాక్టర్ అశోక్ రెడ్డి విద్యార్థిని అపంరంజిని అభినందించి రూ.10 వేలు నగదును ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు.గ్రామంలోని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించి కల్లేపల్లికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని డాలర్ అశోక్ రెడ్డి సూచించారు.గ్రామస్తులు దారం తిరుపతి రెడ్డి, పబ్బతి రమేశ్,విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మండల అధ్యక్షుడు

- కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సిలి వేరి మల్లారెడ్డి అన్నారు. శనివారం మండలం లోని లింగాపూర్, జప్తి లింగారెడ్డి పల్లి గ్రామాలలో స్థాని క బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నాయ కత్వంలో మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ వెంకట్ రామ్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలుపించాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు



ఓటు వేసి మెదక్ ఎంపీగా గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ గ్రామ కమిటీ అధ్య క్షుడు అశోక్, మాజీ సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కనూరి సంతోష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, పులిందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన రెడ్డి,యాదవ సంఘం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామానికి చెందిన పలువురు రెడ్డి,యాదవ సంఘం నాయకులు బీజేపీలో చేరినట్లు బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి



తెలిపారు. ఆదివారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో యాదవ సంఘం నాయకులకు బండి సంజయ్ కండువాలు కప్పి ఆహ్వానించారని మహిపాల్ రెడ్డి తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 06 మే 2024 | www.navatelangana.com

పోస్టర్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కును ఉపయోగించుకోవాలి



- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

నవతెలంగాణ -సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రోజు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి కోరారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు దరఖాస్తు ఉద్యోగులకు ఇప్పటికే పోలింగ్ కేంద్రాల వివరాలను అందించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ లలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఈనెల 8 వరకు ఓటు వేయవచ్చు అని తెలిపారు. సిద్దిపేటలో ఆర్డీవో కార్యాలయంలో, దుబ్బాకలో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లో గజ్వేల్ లో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ మరియు హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉదయం 10:30 గంటల నుండి తమ ఓటు హక్కును తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడుగా బెజ్జనబోయిన ప్రవీణ్

నవతెలంగాణ-తొగుట



ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడుగా బెజ్జనబోయిన ప్రవీణ్ నియమించామని కాంగ్రెస్ పార్టీని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం దుబ్బాక క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో క్రియాశీల కంగా పని చేయాలని సూచించారు. పార్టీలకు యువతనే కీలకమని ఎన్ఎస్యుఐ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తనపైన నమ్మ కంతో తనకు అవకాశం కల్పించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రవీణ్ ధన్యవాదములు తెలిపారు.

శంకర్‌కు పరామర్శ



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గం లోని మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో పితృవియోగంతో బాధపడుతున్న డిపిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. ధైర్య పడవద్దని తామంతా అండగా ఉన్నామని భరోసా కల్పించారు. అనంతరం శంకర్ ను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శంకర్ తండ్రి మతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డి బిఎఫ్ నాయకులు ప్రజా సంఘలు, టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు ఈ పరామర్శలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ బాల్ నరసింహులు, జర్నలిస్ట్ మహేష్ , బందారు రాజు, తుమ్మ శ్రీనివాస్, కిష్టయ్య పలువురు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో మధు గెలుపు ఖాయం



నవతెలంగాణ- గజ్వేల్

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేసి మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం కొడకండ్ల గ్రామంలో ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి నాయిని యాదగిరి, మండల అధ్యక్షులు మల్లారెడ్డి మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ అనిల్ ముంద్రాతి కొండయ్య గజ్వేల్ మహేష్ కొడిశెల బాలకిషన్ మేకల నరసింహులు ముంద్రాతి రవి అక్కి శేఖర్ దొడ్డి బాల నరసింహులు పుల్ల కనకయ్య పోతుగంటి శేఖర్ అరుణ్ స్వామి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొగుట

మతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామని మండల కో- అప్షన్ సభ్యులు ఎండి కలీ మోద్దీన్ తెలిపారు. శనివారం తొగుట గ్రామానికి చెందిన కాసర్ల మైసవ్వ వయసు మే 1వ తేదీన మతిస్థిమితం లేక కూడవెల్లి వాగులో పడి మతి చెందింది. విషయాన్ని తొగుట గ్రామస్తులు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి దష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆయన మతురాలు కుటుంబానికి రూ. 5 వేలు పంపించి నట్లు కో అప్షన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, దాసు, అరుణ్, కాసర్ల పోచయ్య, శివరామణి నవీ న్, ఎర్రోళ్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గుడికందులలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం



నవతెలంగాణ-తొగుట

రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ ఎంతో అభివద్ధి సాధించిందని పిఎసిఎస్ చైర్మన్ కన్న య్య గారి హరి కష్ణారెడ్డి అన్నారు. శనివారం గుడికందుల గ్రామంలోని భైరవ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అన్ని విధాలుగా నష్టపోయిందని అన్నారు. రాష్ట్ర సాధనకోసం మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్య మం ఉదతంగా సాగిందన్నారు. కుల మతాలకు అతీతంగా, చిన్న పెద్ద తేడాలేకుండా సమిష్టి కషి తో తెలంగాణ రాష్ట్ర కల సహకారం అయిందన్నా రు. దేశంలో తెలంగాణ రాష్ట్ర అభివద్ధి అన్ని రంగాలలో ముందుకు వెళ్లిందని పేర్కొన్నారు. మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, వెంకట్రామిరెడ్డి ని, కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారం ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ దూలం బైరా గౌడ్, చింత బైరా రెడ్డి, విద్యాకమిటి మాజీ చైర్మన్ గంగని గళ్ళ బాల్ రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



- మాజీ ఎఫ్ డీ సి చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మజీద్ పల్లి గ్రామంలో ఆదివారం రోజున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా మాజీ ఆఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట రామిరెడ్డి ని గెలిపించాలని కర పత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే తెలంగాణ అభివద్ధి చెందిందన్నారు. రైతులకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. ఈ ప్రచారంలో గ్రామ మాజీ సర్పంచ్ లత శివరాములు గౌడ్, ఎంపీపీ లత రమేష్ గౌడ్, జెడ్పిటిసి బలమల్లు యాదవ్, నాగరాజు, నర్సింలు, గణేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టండి

- ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన మోదీ ప్రభుత్వం
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి

నవతెలంగాణ-చేర్యాల

ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతును ప్రజలు ఆదరించాలని, భువనగిరి సిపిఎం పార్లమెంటు అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి పిలుపునిచ్చారు. చేర్యాల పట్టణంలోని శ్రీ నగర్ కాలనీ,మెండి చింత కాలనీ లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే జహంగీర్ ను పార్లమెంటుకు పంపేందుకు గ్రామాలలో రైతులు, కార్మికులు, కర్షకులు ఒక్కటై ఆశీర్వదించాలని కోరారు. భువనగిరి గడ్డపైన సిపిఎం గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో సమస్యలపై వాణి వినిపిస్తారని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రైవేట్ పరం చేస్తూ దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని విమర్శించారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన చరిత్ర ఎర్రజెండదని అన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు, మరోపక్క ప్రజల బలంతో వస్తున్న సిపిఎం అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ఎగిరేది ఎర్రజెండా అని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే వారికి అండగా ఉండి న్యాయం కోసం పోరాడే ఎర్రజెండా పక్షాన నిలిచి ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్మికులు, కర్షకులు కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదారులకు కొమ్ముగాసే విధంగా బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను ఎత్తివేసేందుకు కుట్ర చేయడం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగం రక్షించాలన్న , ప్రజాస్వామ్యంను పరిరక్షించాలన్న కేంద్రంలో బిజెపిని సాగనంపాలని కోరారు. దేశాన్ని హిందూ దేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందన్నారు. రాముని పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ హిందుత్వ పేరుతో



ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.అనునిత్యం ప్రజల సమస్యలపై పోరాడే జహంగీర్ ను గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్,సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు ఇప్పకాయల శోభ, రమ, పోలోజు శ్రీహరి,బోయిని మల్లేశం, రాళ్లబండి చందు,మేర్గోజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ -గజ్వేల్

కెసిఆర్ తోనే అభివద్ధి సాధ్యమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో పార్లమెంటులో అత్యధిక స్థానాలు గెలుపొందే అవకాశం ఉందని వారు జోష్యం చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి కేసిఆర్ తో పాటు హరీశ్ రావు ఎంతో కృషి చేశారని ఆయన ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని వారు చెప్పారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలతో అభివద్ధి సాధ్యం కాదని గతంలోనే 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో ఏమి అభివద్ధి సాధించిందో వారు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.



2014 నుండి 2023 వరకు మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిన విషయం కాంగ్రెస్ పార్టీకి నాయకులకు తెలుసునన్నారు. ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారని ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం గమనించిందని వారు చెప్పారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నవాజ్ మీరా, అల్వాల శ్రీనివాస్, దేవేందర్, మంజుల రెడ్డి, శ్రీలత, సుజాత, ఫర్జీనా, యూత్ అధ్యక్షులు సంతోష్, సాయి వంశీ, ఉపేందర్, మురళి, చింటూ, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీలతో నీలం మధు గెలుపు ఖాయం

నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలతో నీలం మధు గెలుపు ఖాయమైందని, ప్రజలందరూ అండగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి అన్నారు. పట్టణంలోని 37 వార్డులో నీలం మధుకి మద్దతుగా ఇంటింటా ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమ విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధిలో, సంక్షేమ పథకాలు అమలుతో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, పది లక్షల ఆరోగ్యశ్రీ అమలుతో అనేక పేద కుటుంబాలు బాగుపడుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట



ప్రకారం ఆగస్టు 15లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తారని అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల ప్రవీణ్, ముక్క బాబు, పుట్ల యేసు, బుర్కా సందీప్, నక్క రాకేష్, ఎర్ర మనోజ్, బొమ్మల చంద్రశేఖర్, బండి వెంకట్, సామల నరసింహులు, గుడి కందుల రాజలింగం, మెరుగు నరసింహులు, దువ్వల వంశీ, కొమరవెల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లొ చేరిక

నవతెలంగాణ-తొగుట

బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్య త ఇవ్వడం సంతోషకరమని మాజీ సర్పంచ్

పాతుకుల లీలదేవి వెంకటేశం అన్నారు. శనివారం రాత్రి మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలి సి దుబ్బాక క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాస్కురి కానేష్, అంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ ఓల పు నారాయణ, కళ్లెపు రాజు, జంగాపల్లి ఆంజనే యులు, టంకరి స్వామి, కొయ్యడ స్వామి శరణం గౌడ్, జంగపల్లి స్వామి, చిన్న స్వామి, ఇరుగుల మల్లేశం, ఎర్రోళ్ల కోటి, ఎంగలి కనకయ్య బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా



చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుంద న్నారు. బీఆర్ఎస్ పార్టీ చిన్న చూపు చూడడం వల్లే పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరమ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ పాగాల కొండ ల్ రెడ్డి, చెరుకు విజ య్ రెడ్డీ, టిపిసిసి రాష్ట్ర కార్య దర్శి రెపాక తిరుపతి ముదిరాజ్, మహిపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నిరంజ న్ రెడ్డి, బి. అనిల్, కొంగరి నర్సింలు, గంట రవీందర్ పాల్గొన్నారు.

ప్రాంతీయ పార్టీలతోనే అభివృద్ధి సాధ్యం



- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ -గజ్వేల్

ప్రాంతీయ పార్టీలతోనే అభివద్ధి సాధ్యమని కెసిఆర్ ఇప్పటికే రుజువు చేసినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్ అన్నారు. బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డినీ భారీ మెజారిటితో గెలుపే లక్ష్యంగా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని జడ్పీటిసి మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగాలి అంటే ప్రాంతీయ పార్టీలతోనే సాధ్యం అని అన్నారు. జాతీయపార్టీల ఏలుబడిలో రాష్ట్రల అభివద్ధి శూన్యం అని అన్నారు. జాతీయ మీడియాను గుప్పిట్లో పెట్టుకున్న మోడీ పదేళ్లలో ఒక్క సమావేశం ఏర్పాటు చెయ్యలేదన్నారు. ఒక్క మీడియా సమావేశం లేకుండా ప్రజలకు అభివద్ధి ఏమి జరిగిందో చెప్పని ఏకైక ప్రధాని మోడీ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా గ్యారంటీల అమలులో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్ముకుంటే మనల్ని నట్టేట ముంచుతాయి అన్నారు.బడుగు, బలహీన వర్గాల అభివద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యం అని అన్నారు. కాంగ్రెస్ బిజెపిలో కలిసి కేసీఆర్ మీద బురదజల్లడమే ఎజెండా అని ప్రజలకు ఏమి చేస్తామో చెప్పకుండా కేసీఆర్ తిట్టాడమే ఒక పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కష్ణా గౌడ్, మండల సమన్వయ సమితి సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, పండారి రవీందర్ రావు, రఘుపతి రెడ్డి, గొడుగు స్వామి, బారాస మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ డైరెక్టర్లు కె నర్సింలు, మధుసూదన్ రెడ్డి, బారసా నాయకులు బైరం శివకుమార్, పంగ మోహన్ బాబు , గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, మనోహర్, మాధవ రెడ్డి, వెంకటేష్ యాదవ్ , అశోక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

రాష్ట్రంలో మహిళలకు రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

నిర్మల్ సభలో మహిళలకు రూ 2500, సంవత్సరంలో రూ 30వేలు 6 గ్యారంటీ పథకాలలో భాగంగా బ్యాంకు ఖాతాలో వేస్తున్నట్లు రాహుల్ గాంధీ చెప్పడం రాష్ట్ర మహిళలను మోసగించినట్లేనని, దీనిపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన నివాస గహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్ గాంధీ నిర్మల్ సభలో మాట్లాడిన వీడియో క్లిప్పింగ్ ని చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ 6 గ్యారెంటీలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 గ్యారెంటీలు అమలవుతున్నాయని ప్రచారం చేస్తున్నారని, నేను ఒక గ్యారెంటే అమలైందని అంటున్నానని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రశ్నించారు. మహిళలకు, రైతు భరోసా, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, గహ జ్యోతి పథకాలను అమలు చేస్తున్నామని ప్రచారం చేస్తున్నారని, ఇందులో గహజ్యోతి పథకం ఒకటే పాక్షికంగా అమలవుతుందని అన్నారు. ప్రచారం కోసం మీ వద్దకు వచ్చే పార్లమెంట్ అభ్యర్థులను, కాంగ్రెస్ మంత్రులను, నాయకులను మహిళలు, యువకులు, రైతులు, కౌలు రైతులు, విద్యార్థులు తమ పథకాలు అమలు అవుతున్నాయని ఎక్కడ అమలవుతున్నాయో ప్రశ్నించాలని కోరారు. రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అయితే అబద్ధాలు చెప్పి రాహుల్ గాంధీ రాంగ్ గాంధీ



అయ్యాడని అన్నారు. రాహుల్, రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఇయ్యని హామీలు ఇస్తునమ్మని రాష్ట్ర ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని అన్నారు. వంద రోజులలో అమలు చేయనందుకు రాహుల్ గాంధీ బేషరతు గా క్షమాపణ చెప్పాలని, అప్పుడే ఓట్లు అడగాలన్నారు. మోడీ నల్లధనం తెస్తామని వారు అబద్ధం ఆడారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కుట్ర, కపట నీతి అని అన్నారు. రాహుల్ తన స్థాయిని కాపాడుకోవాలంటే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత దేశాన్ని అతి ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ పేదరికం కు కాంగ్రెస్ పార్టీ కారణమని, ఇందిరాగాంధీ గరీబి హటావో నినాదం ఇచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదరికం ఉండదని అంటున్నారని, పేదరికానికి కాంగ్రెస్, బిజెపి కారణమన్నారు. 6 గ్యారంటీలు అమలుపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని, బహిరంగ చర్చకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నాయకులు సంపత్ రెడ్డి, గుండు భూపేష్, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, దువ్వల మల్లయ్య, సోమిరెడ్డి, పాల్గొన్నారు.

కష్టపడిన వారిని గుర్తించేదే కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ -జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన బిఆరెస్ నాయకులు ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వారు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి యూత్ మండల అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. చేరిన వారిలో తాజా మాజీ వార్డు సభ్యుడు సుదర్శన్, నాయకులు బిక్షపతి, సత్తయ్య, ప్రభాకర్,అశోక్, నర్సింలు, లక్ష్మణ్, గణేష్, సందీప్ తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడిన వారికి గుర్తింపు తప్పకుండా ఉంటుంది అన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపుకోసం కష్టపడి



పనిచెయ్యాలని సూచించారు. ప్రతి ఒక్కరు పార్టీ అభివద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు హన్మంతరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ రజిత రాజేందర్ రెడ్డి ,తాజా మాజీ ఉపసర్పంచ్ మునీర్, సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి,వెంకట్ రామ్ రెడ్డి , విద్యాధర్, నరేందర్, రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- 25ఏళ్ల తర్వాత సంవత్సరాలు తరువాత కలయిక

నవతెలంగాణ-జగదేవపూర్

వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఇరవై ఐదు ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలు నేమరు వేసుకుంటూ ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. చిన్నప్పుడు విద్యా బుద్ధులు చేప్పిన గురువులను పిలిచి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక జగదేవపూర్ మండలంలోని మునిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 1998-99వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఆదివారం ప్రైవేటు పంక్షన్ హాల్ లో ఒకే చోట



కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ ఎంఈఓ ఉదయభాస్కర్ రెడ్డి, పీజీ హేచ్ఎం సుగుణాకర్, రిటైర్డ్ హేచ్ఎం హన్మంతరెడ్డి, మల్లయ్య పూర్వ విద్యార్థులు బాల ఓజయ్య, గుర్రం శ్రీకాంత్, కరుణాకర్ రెడ్డి, సిద్దులు, జోన్న శ్రీనివాస్ రెడ్డి, రవి గౌడ్, ఐలయ్య, శివారెడ్డి, మహేందర్ రెడ్డి,ఉప్పలయ్య, ఖలీల్, శాంత, శ్రీవాణి, అప్సరా, గీతా, సునీత, భాగ్యలక్ష్మి, వెంకటేష్, చంద్రమౌళి, శారద, సునీత తదితరులు ఉన్నారు.

గజ్వేల్ లో ఘనంగా రథోత్సవం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ప్రముఖ దేవాలయం సీతారామ ఉమామహేశ్వర కళ్యాణం లో భాగంగా ఆదివారం రథోత్సవం నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పురవీధుల్లో రథోత్సవాన్ని ఊరేగింపు చేశారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని సీతారాముని దర్శించుకున్నారు. స్థానిక దేవాలయం నుండి హనుమాన్ దేవాలయం వరకు రథోత్సవం నిర్వహించారు. మొదటగా దేవాలయం వద్ద గజ్వేల్ ప్రథమ పౌరుడు మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవం ప్రారంభించారు. అనంతరం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్,



కాల్వ శ్రీధర్ రావు, నిర్వాకులు నేతి చిన్న శ్రీనివాస్, నేతి చిన్న సంతోష్, కళ్యాణ్ కా నర్సింగరావు, బాల్ కుమార్, గంగిశెట్టి రవీందర్, మొనగారి రాజు, తుమ్ శ్రీధర్, ఐల మహేందర్, గాడి పల్లి అనూఫ్, బండారు, ఆకుల నరేష్ బాబు, మహేష్, మనోహర్ యాదవ్, బొగ్గుల సురేష్, అశోక్ గౌడ్, నక్క రేగొండ, నక్క రాములు, రామకోటి రామరాజు, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌండిన్య యూత్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అందే సాయి గౌడ్

నవతెలంగాణ-మిరుదొడ్డి

కౌండిన్య యూత్ నూతన అధ్యక్షుని గా ఎన్నికైన అందే సాయి గౌడ్ కోశాదికారిగా నేరండ్ల వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి అధ్యక్ష కార్యదర్శులు ఎన్నుకున్నందుకు కౌండిన్య సభ్యులందరికీ ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు. కౌండిన్య యూత్ సభ్యులకు ఏదైనా తమ వంతు సాయం చేస్తూ సంఘాన్ని అభివద్ధి చేయడానికి కషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు



అంజి ,నరేష్ ,పరశురాములు ,సాయి, రాజు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్..

నవతెలంగాణ-మెదక్

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఈనెల 8వ తేదీ వరకు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు వినియోగించుకోవచ్చు అని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివార ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల విధులు నిర్వహి స్తున్న ఉద్యో గులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈనెల 8 చివరి తేదీ అని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో, ఆర్డిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియో గించుకోవాలన్నారు. మే 8వ తేదీ తర్వాత ఓటు వేయడానికి అవకాశం లేదన్నారు. ఇట్టి విషయాన్ని ఉద్యోగులు గమనించాలని తెలిపారు.

కాంగ్రెస్ గెలిస్తేనే కష్టాలన్నీ తీరుతాయి



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్రంలో కాంగ్రెస్ గెలిస్తేనే ప్రజల కష్టాలన్నీ తీరుతాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం తోటపల్లి, బేగంపేట, కల్లేపల్లి, గుండారం గ్రామాల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ రత్నాకర్, ఒగ్గు దామోదర్,పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మధు సూధన్ రెడ్డి, శెట్టి రాజు,అయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు హజరయ్యారు.

కాంగ్రెస్ వీడిన మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-న్యాల్కల్

కాంగ్రెస్ మండల నాయకుడు, మాజీ ఎంపీపీ మెటల్‌కుంట విలాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం గంగ్వార్ చౌరస్తాలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు ఉమాకాంత్ పాటిల్, పాండురంగారెడ్డి, గంగ్వార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించి గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-కొమురవెల్లి

దేశంలో, రాష్ట్రంలో పదేళ్లుగా ప్రజలను పీల్చి పిప్పి చేసన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సనాది భాస్కర్ అన్నారు. ఆదివారం లేనిన్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో ఐదు పథకాలను అమలు చేసిందని చెపారు. భవిష్యత్తులో పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సనాధి నాగరాజు, దాసరి శ్రీనివాస్, దాసరి నవీన్, దాసరి సత్యనారాయణ, దాసరి హరినాథ్, బత్తుల నరసింహులు,దాసరి సురేష్, అమరేందర్, దాసరి కుమార్, గుండె పవన్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ జోరుగా ప్రచారం

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని మల్చెరువు తండా, నర్సింగ్ తండా, దుబ్బతండా, మసిరెడ్డి తండాల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి రిజరేషన్లు యధావిధిగా కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మరింత అభివద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావును గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, లౌడియా కైలు నాయక్, అక్కన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్, మాలోత్ శ్రీనివాస్ నాయక్, చాపగాని తండా మహేందర్, భానోత్ రమేష్, భూక్యా దామోదర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మగ్దుంపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా జాప తిరుపతి

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం మగ్దుంపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా జాప తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవుల పల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్ లు నియామక పత్రాన్ని జాప తిరుపతికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ చేసిన మోసాలకు ప్రజలు విసిగిచెంది శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఓడించారని తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్క ఎంపీ సీటు కూడా రాదన్నారు. పార్టీలో పదవి ఉన్నా లేకున్నా క్రమశిక్షణతో పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ అభివద్ధికి కషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అచ్చిన సత్తయ్య, చెలికాని యాదగిరి యాదవ్, జంగిటి శ్రీనివాస్, బాగు శ్రీకాంత్,అనరాజు నాగరాజు,గాండ్ల రమేష్, చేర్యాల బాలయ్య ,శ్రీనివాస్ రెడ్డి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే

నవతెలంగాణ-రాయపోల్

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి గెలుపు నల్లేరు మీద నడికేనని ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తామని రాయపోల్ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి గెలుపొందడం ఖాయమని, ఆయనకు ఉమ్మడి మెదక్ జిల్లాతో 20 సంవత్సరాల అనుబంధం ఉందని ఉమ్మడి మెదక్ జిల్లా పిడి, జాయింట్ కలెక్టర్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా పనిచేయడం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలతో సత్సంబంధాలు పరిచయాలు ఉన్నాయన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వెంకటరామిరెడ్డి వివిధ హెూదాలో పనిచేసి ప్రజలకు సేవ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తుందన్నారు. వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. డిసెంబర్ 9 న అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు ఊసే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టి తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ రక్షకుడని ప్రజలు నమ్ముతున్నరని, బస్ యాత్ర చేపట్టిన కేసీఆర్ కు బ్రహ్మరథం పడుతున్నారని వారి సమస్యలను మొరపెట్టుకుంటున్నారన్నారు. అలాగే గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏం లేదన్నారు. అంగు ఆర్భాటాలు ప్రచారాలు తప్ప అభివద్ధి శూన్యం అన్నారు. విదేశీ బ్యాంకులలో ఉన్న నల్లధనం



వెనక్కి తీసుకువచ్చి ప్రజలకు ఒక్కొక్కరికి 15 వేలు జమ చేస్తామన్నారు. దళితులు, ముస్లింల మీద దాడులు చేస్తూ మత రాజకీయం చేస్తున్న బిజెపికి చరమగీతం పాడాలన్నారు. 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అలాంటి బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపి, కాంగ్రెస్ పార్టీలను పాతరేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు రవి, మాజీ సర్పంచ్ చిరంజీవి, నాయకులు శ్రీనివాస్, రవీందర్, వెంకటేష్, స్వామి, నర్సింలు, లింగం పాల్గొన్నారు.

మాట తప్పిన ప్రధాని నరేంద్రమోదీ ని గద్దె దింపాలి

నవతెలంగాణ-చేర్యాల

అధికారంలోకి రాకముందు యువతకు ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని మాట తప్పిన ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దింపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. చేర్యాల మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో ఆదివారం భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. 10 ఏండ్లు గడిచిపోయినప్పటికీ యువతకు రెండు కోట్ల ఉద్యోగాల మాట అటు ఉంచి ఉన్న ఉద్యోగాలను పీకేసిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందని తెలిపారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీలో భాగంగా ఈ



పది సంవత్సరాల కాలంలో దేశ యువతకు రావలసిన 20 కోట్ల ఉద్యోగాలు ఎందుకు ఇయ్యలేకపోయారో సమాధానం చెప్పి బిజెపి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కష్టజీవుల అభ్యర్థి ఎండి. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో గొర్రె శ్రీనివాస్, యార ప్రశాంత్ పాల్గొన్నారు.

దురుసుగా ప్రవర్తిస్తున్న వైన్స్ యాజమాన్యాలు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామంలో ఉన్న ఎస్ఆర్ఎం వైన్స్‌లో.. ఆదివారం కొంతమంది కస్టమర్లు లైట్ బీర్ల కోసం అడగగా యాజమాన్యాలు బీర్లు లేవ ని చెప్పి అక్కడే బెల్ట్ షాపు వ్యక్తులకు ఎక్కువ ధరకు బీర్లు అందజేశారు. దాంతో ఆగ్రహించిన కస్టమర్లు తమకు ఇవ్వకుండా బెల్ట్ షాపు వాళ్లకి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. దీంతో వైన్స్ యాజమాన్యాలు దిక్కున్న దగ్గర చెప్పుకోండి అంటూ దురు సుగా ప్రవర్తించారు. అంతేకాకుండా ఎక్సైజ్ అధికారులు మమ్మల్ని ఏమి చేస్తారని, అసలు మీకు మద్యం ఇవ్వమని తెగేసి చెప్పినట్టు కస్టమర్లు ఆరోపించారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మందు బాబులు కోరుతున్నారు.

పేద బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గత 70 ఏళ్లుగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎల్తూరి క్రాంతి అంబేద్కర్ అన్నారు. ఆదివారం యువజన కాంగ్రెస్ నాయకులతో ఆయన గజ్వేల్ లో సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇటీవల తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన పార్టీ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఆంక్ష రెడ్డిలకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ గజ్వేల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే కపానందం, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు సుధీర్ రెడ్డి లు మాట్లాడుతూ గజ్వేల్ నియోజక వర్గం, కొండపాక మండలం సిరిసినగండ్ల అనే మారుమూల గ్రామం నుండి నేడు యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి గా ఎన్నికవడం సంతోషకరమన్నారు.గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆయన ను శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. ఒక పేదింటి బిడ్డ నేడు గ్రామం నుండి రాష్ట్రానికి ఎన్నికవడం సంత



ోషంగా ఉందన్నారు. చిన్న వయసు కలిగిన క్రాంతి కి ఇంకా ఎంతో మేలిమి భవిష్యత్ ఉందని, ఎన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ కష్ణ, మాజీ ఎంపీటీసీ తుప్పతి అంజి యాదవ్, మల్లం లక్ష్మణ్, అనిల్ యాదవ్ పాల్గొన్నారు.

కరీంనగర్‌లో వినోదన్నదే విజయం

- బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుశురాం..
- ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్.

నవతెలంగాణ-అక్కన్నపేట కరీంనగర్ పార్లమెంటులో విజయకేతనం ఎగరేసేది బోయినపల్లి వినోద్ కుమార్ అని బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాములు, బీఆర్ఎస్ అక్కన్నపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు యాస శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని గౌరవెల్లి గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గారడి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని , హామీలు నెరవేర్చకుండా సీఎం రేవంత్ దేవుళ్ల పై ఒట్లు వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మరని తెలియజేశారు. కాంగ్రెస్ వస్తే చాలు రైతుల కళ్ళల్లో కన్నీరే మిగులుతుందని, పొలాలన్నీ ఎండిపోయాయని అన్నారు. కనీసం పండిన పంటను కొనుగోళ్లు కూడా సరిగ్గా జరగడం లేదని ఆరోపించారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో బోయిన్ పల్లి వినోద్ కుమార్ ఉన్నప్పుడు జరిగిన అభివద్ధి తప్ప, బిజెపి ఎంపీ బండి సంజయ్ చేసిందేమీ లేదని అన్నారు. రాముడు, లక్ష్మణుడు అంటూ కుల,



మతాల మధ్య చిచ్చులు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలియజేశారు. ఇక్కడ బిజెపి పని అయిపోయిందని, సెంటిమెంట్ మత రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడుతున్నారని ఆరోపించారు. అభివద్ధి సాధకుడు బోయిన్పల్లి వినోద్ కుమార్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైరి రామస్వామి, పెద్ది సంపత్, జంగపల్లి కనకయ్య, రవి, మజ్జిక మధు, ప్రదీప్, పాంద్రాల తిరుపతి, సూరంపల్లి సత్తయ్య, బాలరాజు సుదర్శన్, బత్తిని బాలయ్య, శీలం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత ఆకాంక్షల కన్న దేశ ప్రతిష్ట ముఖ్యం

- రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం

నవతెలంగాణ-రాయపోల్

దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ ఆకాంక్షల కన్న దేశం యొక్క ప్రతిష్టను దష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో ఉద్యోగ, ఉపాధ్యయులందరూ దేశ రక్షణకు పాలు పడుతున్న నరేంద్ర మోడీకి మద్దతుగా కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి, ఈ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.నిస్వార్థంగా ఒక బలమైన దేశాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవ ఎనలేనిది అని, ప్రజల రక్షణనే ధ్యేయంగా రేయింబవళ్లు కష్టపడే పోలీస్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని తెలిపారు.అలాంటి



వారందరు,డబ్బు సంచులతో రాజకీయాలు చేయాలనుకునే వారికీ, కులం పేరుతో ప్రజాప్రతినిది కావాలి అనుకునేవారికి మీ ఓటుతో బుద్ధి చెప్పాలి. మెదక్ పార్లమెంట్ నుంచి పోటీచేస్తున్న అభ్యర్థుల గుణ గణాలు సరిచూసుకొని ఓటు వేయాలని చెప్పారు. రెండున్నర దశబద్దాలుగా ప్రజల సమస్యల సాధననే ధ్యేయంగా కొట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించడంలో మీ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.